నవతెలంగాణ

మెదక్

1

శనివారం | 27 జులై 2024 | www.navatelangana.com

ఆగ్రోస్ సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని జోగిపేట ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-1ను జిల్లా వ్యవసాయ అధికారి బి అంబికా సోని శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, ధరల పట్టిక, రసీదులు, లైసెన్సులు వాటి యొక్క పరిమితి, ఈపాస్ మషీన్ లో నిలువలు, మరియు దుకాణంలో నిల్వలో తేడా ఉండకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండల వ్యవసాయ అధికారిని విజయ రత్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్గిల్ విజయ్ దివస్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కార్యదర్శి వటపాత్ర సాయి నిర్వహణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా సైనిక్ వెల్ఫేర్ బోర్డ్ మెంబర్ తోపాజి అనంతకిషన్, కూనవేణు, లింగా గౌడ్, అంజయ్య, కృపానిది మాజీ సైనికులు నర్సింలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఓ ఆఫీస్‌లో పచ్చదనం పరిశుభ్రత



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జోగిపేట ఆర్డీఓ పాండు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించారు. చెత్తాచెదారం తీసివేశారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఆయన వెంట మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ తదితరులు ఉన్నారు.

దోసపల్లిలో రేపు బోనాల పండుగ



నవతెలంగాణ-మనూర్

మండలంలోని దోసపల్లి గ్రామంలో రేపు(ఆదివారం) బోనాల పండుగ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు బీరదార్ దత్తు తెలిపారు. ఉదయం పూజలు, మధ్యాహ్నం అమ్మవారి ఊరేగింపు బోనాలు తీయడం జరుగుతుంన్నారు. మనూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చీకుర్తి నర్సింహా సహకారంతో అన్నదానం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ ఉత్సవాలకు ఎంపీ సురేష్ షెట్కర్, ఖేడ్ ఎమ్మెల్యే డా పి సంజీవ్ రెడ్డిలతో పాటు ఖేడ్ మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ శెట్కార్, చంద్రశేఖర్‌రెడ్డి, నగేష్ శెట్కార్ హాజరవుతారన్నారు. ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మొక్కలు మానవ జీవరాశికి ఎంతో ఉపయోగపడుతాయని రంజిత్ ట్రోఫీ క్రికెటర్ ప్లాంటేషన్ నాగేంద్ర అన్నారు. వనమహోత్సవంలో భాగంగా ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ఉపాధి హామీ అధికారులు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి.. వాటి సంరక్షణా బాధ్యతా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీఓ రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తానికి నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్ అభయ హస్తానికి నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని చెప్పిందని.. కానీ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్‌ను సవరించి నిధులు కేటాయిం చాలని కోరారు. ప్రస్తుత బడ్జెట్లో దళితులకు రూ.33,124 కోట్లు ప్రతిపాదించారని 18 శాతం దళితులు ఉన్నారని అందుకు అనుగుణంగా నిధులు పెంచాలని కేటాయించిన నిధులు పూర్తి గా ఖర్చయ్యే విధంగా చర్యలు తీసుకోవడానికి నోడల్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.

బడ్జెట్లో విద్యాశాఖకు అరకొర నిధులు



నవతెలంగాణ-కంగ్టి

రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు సరిపడా నిధులు కేటాయించలేదని టీఎస్ యూటీఎఫ్ కంగ్టి మండలాధ్యక్షులు అంజయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొఠారి విద్యాకమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగా నికి 30 శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్ప టికీ.. కేవలం రూ.21,292కోట్లు అంటే 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత 66శాతం దాటలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో భవనలు, మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు వెళ్తు న్నారన్నారు. కాబట్టి 30శాతం వరకు నిధులు కేటాయిస్తేనే విద్యావ్యవస్థలో మార్పులు వస్తాయని.. కాబట్టి ఆ దిశగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ కార్యదర్శి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని తను చేసిన సేవలే గుర్తింపునిస్తాయని గ్రామస్తులు అన్నారు. మండల పరిధిలోని బిడెకన్నె గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన్ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి గత 18 ఏండ్ల నుండి గ్రామానికి సేవ చేయడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెన్నారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

2వ వార్డులో డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట పురపాలక సంఘంలోని 2వ వార్డులో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. విష జ్వరాలు సోకకుండా నీరు నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉంచాలని వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో చైర్మన్ గూడెం మల్లయ్య వార్డు కౌన్సిలర్ పిట్ల భాగ్య లక్ష్మి లక్ష్మణ్, కమిషనర్ తిరుపతి శానిటేరి ఇన్స్పెక్టర్ వినయ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో శుక్రవారం కార్గిల్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ సరిహద్దుల్లో నిరంతరం సైనికులు దేశ ప్రజలను కాపాడుతూ.. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉగ్రవాదులతో విరోచితంగా పోరాడుతూ దేశ ప్రజలను రక్షిస్తున్నారన్నారు. దేశాన్ని కంటికి రెప్పలాగా కాపాడుతూ భారత సైనికులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన సైనికులను స్మరించుకుంటూ నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయ్ కుమార్, లింగమూర్తి, శరత్, పవన్, అరవింద్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, శివకుమార్, మోహన్ రెడ్డి, సుధాకర్, రైతు నాయకులు పాల్గొన్నారు.

బదిలీలు చేపట్టాలని టీచర్ల నిరసన

నవతెలంగాణ-మునిపల్లి

బదిలీలు చేపట్టాలని కోరుతూ మునిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన సమయంలో పాఠశాల ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బదిలీలు, 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరాన్‌పల్లిలో డ్రైడే ఫ్రైడే..



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరానపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టైర్లల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షా కాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని కాబట్టి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు రత్న కుమారి, శ్రీకాంత్‌రెడ్డి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు దానవ్వ, ప్రియాంక పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ల్యాప్‌టాప్, సెమిస్టర్ ఫీజు అందజేసిన కలెక్టర్

- ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కలెక్టర్ మనుచౌదరి ఆకాంక్ష



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

పదవ తరగతిలో 10 జీపీఏ సాధించడంతో పాటు ఐఐటీ తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి బి.ఆర్యన్‌కు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ల్యాప్‌టాప్, సెమిస్టర్ ఫీజును అందజేశారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బి. ఆర్యన్ రోషన్ కోహెడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10/10 జిపిని సాధించారు. అదే విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివి ఎంతో కష్టపడి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ ఐఐటీ తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో సీటు సంపాదించారు. అతనికి ఐఐటీలో చేరేందుకు పేదరికం అడ్డు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ మనుచౌడరి చదువుకునేందుకు తోడ్పాటునందించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో రూ.40,500ల విలువ చేసే ఎచ్‌పి ల్యాప్‌టాప్‌తో పాటు ఐఐటి ఫస్ట్ సెమిస్టర్ ఫీజు రూ.36,750లను చెక్కు రూపేనా జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగవాల్‌తో కలిసి ఆర్యన్ రోషన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి.ఆర్యన్ రోషన్ తండ్రి తన చిన్నతనంలోనే మరణించినా తల్లి రాజమణి రోజు కూలి చేసి రోషన్‌ను చదివించారని తెలిపారు. రోషన్ పట్టుదలతో చదివి ఐఐటిలో సీటు పొందినందుకు అభినందనలు తెలుపుతూ.. ఇలాగే ఐఐటి పూర్తి చేసుకోని అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని, చదువుకోవాలనే ఆసక్తిగల నీలాంటి నిరుపేదలకు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- ఆక్సిడెంట్ పోర్న్ ఏరియా/బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్‌ను శుక్రవారం నిర్వహించి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి ఏటా పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలు తమ తమ ఏరియాల్లో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియా/ బ్లాక్ స్పాట్‌గా గుర్తించి, సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్లకు కలిసే అప్రోచ్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించాలని, రోడ్డు కనిపించకుండా పెరిగిన పొదలను తొలిగించే విధింగా చూడాలన్నారు. గ్రామాలలో నుండి వచ్చే వాహనాలు నేరుగా హైవే రోడ్డు ఎక్కకుండా బెల్ రోడ్లను ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి బారికెట్స్ ఏర్పాటు చేయాలని సుచించారు. తరచూ వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా కొంత వరకు రోడ్డు ఆక్సిడెంట్స్ ను నివారించవచ్చు అన్నారు. అవసరం ఉన్న దగ్గర స్పీడ్ బ్రేకర్స్ /రాంబుల్ స్ట్రిప్స్ వేహించాలని, ప్రధాన కూడళ్లలో అల్మాస్ లైట్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు రోడ్డు నిర్మాణంలో లోపాలున్నట్లైతే ఆర్అండ్‌బి, పంచాయ తీరాజ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం దిశగా కృ షి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జహీరాబాద్ డీఎస్పీ రామ్ మోహన్‌రెడ్డి, నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమే ష్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలీ అబ్బాస్ ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో అలీ అబ్బాస్ ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంబాపూర్ గ్రామంలో అలీ అబ్బాస్ జాతర ఉత్సవాలు రేపటి నుంచి ఈనెల 30 వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై అలీ అబ్బాస్ సవారి ఆశీస్సులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, దయానంద్, లక్ష్మణ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల సంరక్షణ, కట్టడికి చర్యలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల సంరక్షణ, కట్టడికి బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ సహకారంతో ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుక్కల సంరక్షణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డితో కలిసి పాండురంగారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జంతు ప్రేమికురాలు అమలతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం, గాయపడ్డ కుక్కలకు చికిత్స, స్టెరిలైజేషన్, సంరక్షణ, తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పైన సంస్థ బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల కట్టడికి ఇప్పటికే చర్యలు చేపట్టామని చైర్మన్ టిపిఆర్ తెలిపారు. రాబోయే రోజుల్లో బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ సహకారంతో వీధి కుక్కల సంరక్షణకు చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

గుంతలు పూడ్చడంలో అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-సదాశివపేట

రోడ్లపై పెద్ద ఎత్తున గుంతలు పడి.. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రజలు ప్రయాణాలు చేస్తున్నా అధికారులు కనీసం పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ ఆరోపించారు. సదాశిపేట నుంచి మోమిన్‌పెట్ వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడ గుంతలను డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. సదాశివపేట నుంచి మోమి న్‌పేట్‌కు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి రోడ్డు మొత్తం గుంతలుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. గతంలో ఈ గుంతల్లో మట్టి నింపి చేతులు దులుపుకున్నారే తప్ప పూర్తిస్థాయి రిపేర్లు మాత్రం చేయలేదన్నారు. దాంతో వర్షాలు పడిన ప్రతీసారి.. గుంతల్లో నీళ్లు నిలిచి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్లను బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, హాజీ గని ,ముజీబ్ నవాజ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ లోని జాతీయ రహదారిపై ఉన్న రైల్వే గేటు వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని, ఆ లోపు కింద ఉన్న సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) డీఈఈకి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు ఆయా అంశాలపై డీఈతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ.. ఏండ్ల తరబడిగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలన్నారు. పూర్తిగా గుంతల మయంగా మారిన సర్వీసు రోడ్డుకు మరమ్మతులు చేయాలన్నారు. బడ్జెట్ లేదనే పేరుతో బ్రిడ్జి నిర్మాణ పనులను ఆపివేయడం, గుంతలను కూడా పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాగా సోమవారం లోపు సర్వీ స్ రోడ్ మరమ్మత్తులు చేస్తామని డీఈ హామీ ఇచ్చారన్నారు. బడ్జెట్ లేకపోవడంతో బ్రిడ్జీ పనులు ఆగాయని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సలేమొద్దీన్, ముజాహిద్,నరేష్, బాలరాజ్, సూరి, ఫహీం పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మెన్ తూర్పు నిర్మల రెడ్డి
- సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కొండాపూర్

వ్యవసాయ రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధర, పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన ఎరువులు మందులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మెన్ తూర్పు నిర్మల రెడ్డి అన్నారు. మల్కాపూర్లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ రాంచందర్ రాథోడ్, వైస్ చైర్మెన్‌గా ఆశోక్‌రెడ్డి, డైరెక్టర్లతో మార్కెటింగ్ శాఖ డిఎంఓ ఛాయాదేవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నిర్మలా రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చేందేలా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2లక్షల రుణమాఫీ చేశారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో త్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, మాజి ఎంపిపి అంజనేయులు, టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంతకిషన్, మున్సిపల్ చైర్మెన్ బొంగుల విజయలక్ష్మి, మాజి: ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి నర్సింహ్మారెడ్డి, సొసైటీ చైర్మెన్ ఎల్.శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కుమార్, వైస్ చైర్మెన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు జార్జ్ బుచ్చిరాంలు, గడీల రాంరెడ్డి, నర్సింలు, మల్లెడ్డి, గోపాల్‌రెడ్డి, కూణ సంతోష్, డైరెక్టర్లు బుచ్చిలింగం, రాధాకిషన్‌లు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-మునిపల్లి

మహిళా చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని, తమను తాము సంరక్షించుకోవాలని జిల్లా న్యాయ సేవాదికర సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి రమేశ్ అన్నారు. జిల్లా న్యాయ సేవాదికర సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో మిషన్ శక్తి వంద రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమంలో భాగంగా బుదేరా పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్ డిగ్రీ కళాశాల శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ జడ్జి రమేష్ పాలగ్గొని మాట్లాడారు. కొత్తగా వచ్చిన చట్టాల గురించి వివరించారు. పిల్లల సంరక్షణ, వరకట్న నిషేధిత చట్టం, ప్రభుత్వ ప్రవేట్ ఆఫీసులలో పనిచేసే ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపులు నిరోధిక చట్టం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, అప్పుడే అనుకున్న దాన్ని సాధించగలుగుతామని తెలిపారు. ప్రస్తుతం ఫోన్ వాడకం పెరిగిందని, దాంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరిగాయని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, భరోసా,సఖి,ఉమెన్స్ వింగ్ లు పనిచేస్తున్నాయన్నారు.

అనంతరం ఐసిడిఎస్ సీడీపీఓ రేణుక పటిట్ మాట్లాడుతూ... బాల్యవివాలను అరికట్టేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలతో పాటు చిన్నారులకు పౌష్టికమైన ఆహారం అందిస్తున్నామని, అదే విధంగా పోషక లోపం ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి ,లింగ సమానత్వం గురించి, ఆరోగ్య విద్య ఉద్యోగ అభివృద్ధి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ , కళాశాల ప్రిన్సిపల్ ఆరీఫా తహ్సీన్, జిల్లా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

రైతుబీమా పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అందోల్ మండల వ్యవసాయ అధికారి విజయ రత్న అన్నారు. మండల పరిధిలోని కొడేకల్ గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలో 28-6-2024 వరకు పట్టా పాస్‌బుక్‌లు పొందిన లేదా తహసీల్దార్ డిజిటల్ సైన్ కాపీ పొందిన రైతులు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకోలేని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఇంతకుముందు దరఖాస్తు చేసిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదన్నారు. రైతు పుట్టిన తేదీ 14 ఆగస్టు 1965 నుంచి 14 2006 లోపల ఉండాలన్నారు. వయసు పరిమితి 18 నిండిన 59 ఏండ్ల లోపు ఉన్న రైతులు మాత్రమే అర్హులన్నారు. ఇందుకోసం ఆధార్ కార్డుపై ఉన్న వివరాలు మాత్రమే ప్రమాణికంగా తీసుకుంటారన్నారు. ఇదివరకు నమోదు చేసుకున్న రైతులు నామిని వివరాలను మార్చాలనుకుంటే ఈనెల 30వరకు మార్చుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంలో రైతు బీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, నామిని ఆధార్ జిరాక్స్ జత పరచాలన్నారు. రైతు స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఆగస్టు 4 తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. రైతుబీమా దరఖాస్తుల సేకరణ గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాన్ని సందర్శించి, పట్టాదారులనుంచి స్వయంగా సేకరిస్తామన్నారు. ఈ పథకం గురించి అవగాహనా లేని రైతులకి అవగాహన కల్పిస్తామన్నారు. అందోల్ మండలం రైతు బీమా ప్రచార కార్యక్రమం గ్రామాల వారిగా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

రీజినల్ రింగ్ రోడ్‌లో, కొండపొచ్చమ్మ కాల్వలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సాపూర్ చౌరస్తాలో 15 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ 15 రోజులుగా రైతులు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం సరైన వైకరి కాదని మండిపడ్డారు. బహిరంగ మార్కెట్‌లో భూములకు లక్షల రూపాయలు పలుకుతున్నా ప్రభుత్వం పరిహారం ఎంత ఇస్తారో చెప్పకుండా ఆర్ఆర్ఆర్, కొండపొచమ్మ సర్వేలు నిర్వహిస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదని మండపడ్డారు. హైదారాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న నర్సాపూర్ ప్రాంత రైతులు భూములు కోల్పోవడం అంటే తీవ్రమైన నష్టమే అంటూ గుర్తుచేశారు. గత 15 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతుల న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం ఆలోచించి అధికారులు వెంటనే దీక్షలు విరమింపచేయడం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులను ఐక్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.మల్లేశం, డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, నరేష్, దాసు, రైతులు కిష్టగౌడ్, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ సాధిస్తాం



నవతెలంగాణ-జోగిపేట

ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ సాధిస్తామని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, పత్రికా సంపాదకవర్గ సభ్యులు ఎ.మాణయ్య అన్నారు. జోగిపేటతో పాటు మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో సభ్యత్వ పక్షోత్సవాల సందర్భంగా శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల సాధనే ధ్యేయంగా, ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సంఘం, ఎన్నో ఉత్తర్వులను ఇప్పించిన సంఘం పీఆర్‌టీయూ అన్నారు. 20 వేల ప్రమోషన్లు, బదిలీలు పట్టుపట్టి కోర్టు కేసులు ఎదుర్కొని పూర్తి చేయించిన సంఘం పీఆర్‌టీయూ అని గుర్తు చేశారు. త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేస్తామన్నారు. జీ.ఓ 11, 12లను సవరిస్తూ బీఈడీ అర్హత గల ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్‌ఎం గా పదోన్నతికి అవకాశం కల్పించాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు పిఎస్ హెచ్‌ఎం సంఖ్య పదివేలకు పెంచాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానం రద్దు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలన్నారు. పీఆర్సీలో 2023 నుంచి ఆర్థిక లాభం వచ్చే విధంగా 50శాతం ఫిట్మెంట్ వర్తింపజేయాలని, పెండింగ్‌లో ఉన్న 05 డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీ యూ ద్వారా పోరాడుతామన్నారు. జోగిపేట పాఠశాలలో పీఆర్‌టీయూ పక్షాన విద్యార్థుల కోసం 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. నరోత్తం కుమార్, బి.రాజమల్లు, రాష్ట్ర బాధ్యులు మంజ్యానాయక్, సంగారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.అనిల్ కుమార్, జిల్లా బాధ్యులు పి. సుభాష్,వి. బి.శ్రీనివాస్, కృష్ణయ్య, త్రినాథ్ రావు, చంద్రశేఖర్,జనార్దన్ రెడ్డి, నవీన్, రమేష్ కుమార్, సర్దార్ బేగ్, నర్సింగ్, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

వనమహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన వన మహోత్సవ వేడుకలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి చెట్లను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'వృక్షో రక్షతి రక్షితహ' అనే ఏనాడో పెద్దలు చెప్పినట్టు గుర్తు చేశారు. వానవాళి మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి.. వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, నాయకులు రమేష్ చౌహన్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు వివేకానంద, హన్మాండ్లు , రాజేష్ , సద్దాం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

భేల్‌లో బోనాల ఉత్సవాల ప్రారంభం..

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో రేపు(ఆదివారం) బోనాల పండుగ నిర్వహించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం రోజున బోనాల ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనంగా భేల్ అధికారులు ప్రారంభించారు. భేల్ కంపెనీ ఫైనాన్స్ డైరెక్టర్ ద్వివేది, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజా, శ్రీనివాసరావు జనరల్ మేనేజర్ లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేల్ అధికారులు మాట్లాడుతూ.. భేల్ టౌన్షిప్‌లోని పెద్దమ్మ ఆలయంలో ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఎన్నో ఏండ్లుగా ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ యేడు బోనాల పండుగ గురించి అన్ని ఏర్పాట్లను చేసినట్టు చెప్పారు.

అఫ్జల్ కుటుంబాన్ని పరామర్శించిన తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో గల సామాజిక కార్యకర్త మహమ్మద్ మోసం హౌస్ కుటుంబాన్ని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ పరామర్శించారు. హౌస్ తండ్రి, సామాజిక కార్యకర్త మహమ్మద్ అఫ్జల్ రెండ్రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం మోజన్ గౌస్, కుటుంబ సభ్యులతో పాటు వారి తమ్ముళ్లు మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులను పరామర్శించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

రైతులకు యూరియా బస్తాల పంపిణీ



నవతెలంగాణ-కంగ్టి

వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల రైతులకు శుక్రవారం యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మారుతీరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్నివిధాల ఆదుకుంటున్నదన్నారు. రైతులకు సరిపడా యూరియా, డీఏపి అందుబాటులో ఉన్నదని.. అందరు వచ్చి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరే అశోక్, మహిపతి, హన్మంతు, సిబ్బంది ఉన్నారు.

కల్లుగీత కార్మికులకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత కార్మికులకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యస్.ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి కేవలం రూ.68 కోట్లు, నీరాకు రూ.25 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం ఆవిష్కరణ సభలో గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో కనీసం లక్ష మందికి ఇచ్చినా రూ.90 కోట్లు అవసరం పడతాయన్నారు. నెక్లెస్ రోడ్‌లో ఉన్న నీరా కేఫ్‌కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి, దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం రూ.100 కోట్లు బడ్జెట్ కావాలన్నారు. కాబట్టి కేటాయింపులు వెంటనే పెంచాలన్నారు. చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు రూ.5000 కోట్లు కేటాయించాలని.. గత అనేక ఏండ్లుగా కల్లుగీత కార్మిక సంఘం గౌడ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయన్నారు. ఈ ప్రభుత్వమైనా నిధులు కేటాయిస్తుందని ఆశతో ఎదురు చూస్తుంటే.. నిరాశే మిగిల్చిందన్నారు.



కార్మిక వ్యతిరేక బడ్జెట్

నవతెలంగాణ-సంగారెడ్డి

రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టిన బడ్జెట్.. 'కార్మిక వ్యతిరేక బడ్జెట్' లాగా ఉన్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల రెండో పీఆర్సి ప్రస్తావనే చేయలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ అంశాలు బడ్జెట్‌లో లేవన్నారు. వివిధ రంగాల కార్మికుల వేతనాలు, అసంఘటితరంగా కార్మికుల సంక్షే మ బోర్డు ఊసే లేదన్నారు. ఆసియా ఖండంలోనే పెద్దదైన పారిశ్రామిక ప్రాంతమైన సంగారెడ్డి జిల్లాలో అనేకమంది కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అందడం లేదన్నారు. వేతనాల జీవో సవరణ కూడా ఈ బడ్జెట్లో చెప్పలేదన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చట్టబద్ధ, హక్కులు కల్పించుటకు చర్చనే చేయలేదని.. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక బడ్జెట్ అన్నారు.

బడ్జెట్లో బీసీ సంక్షేమం, పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత లేదు

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ బడ్జెట్ నిరాశ పరిచిందని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-2025 గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీల సంక్షేమానికి ప్రాధన్యత ఇవ్వలేదన్నారు. వందకు పైగా ఉన్న బీసీ కులాలకు, వృత్తి కులాలకు ప్రభుత్వం కేటాయించిన రూ.9 వేల పైచిలుకు నిధులు ఏమాత్రం సరిపోవు అన్నారు. బీసీ సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. మున్సిపాల్టిల్లో మౌలిక సదుపాయల అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన రిజినల్ రింగ్ రోడ్డుకు అరకొర కేటాయింపులు చేశారన్నారు. మియాపూర్ నుంచి పటాన్చెరు వరకు మెట్రో విస్తరణ అని కేవలం ప్రకటన మాత్రం చేశారని.. బడ్జెట్లో నిధుల కేటాయింపు చేయట్లేదన్నారు. మెట్రో రైలు మార్గాన్ని సంగారెడ్డి వరకు విస్తరించాలన్నారు. ఎంఎంటీఎస్ రైలు మార్గాన్ని సంగారెడ్డి వరకు వేయాలని కోరారు.

ఎంగేజ్మెంట్ విందుకు హాజరైన ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం ఏబీఎన్ రిపోర్టర్ మహమ్మద్ అయూబ్ పాష కుమారుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం రాత్రి హైదరాబాద్లోని ఎస్ఐ కళ్యాణ మడపంలో మహమ్మద్ షాకీర్ పాషా ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి వివిధ పత్రికల ,చానల్లో ఎడిటర్లతోపాటు ప్రముఖులు హాజరై వరుడు షాకీర్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయూబ్ కుటుంబ సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, దవులయ్య, అక్రమ్ పటేల్, అహ్మద్, రాచన్న, అమ్ము సెట్, ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొని అయూబ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని నిధులెక్కడ?



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ.2,292కోట్లు మాత్రమే కేటాయించడాన్ని పీడీఎస్‌యూ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో చెబుతూనే.. విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పదిహేను శాతం నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టో పెట్టిన విషయాన్ని మరిచిపోయి విద్యార్థులను నిరుద్యోగులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. గత కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ల బకాయిల ఎనిమిది వేల కోట్లు ఉన్నాయని.. వాటి గురించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ బకాయిలకు సంబంధించిన ఊసే లేకుండా ఉన్నదన్నారు. కావున బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పలు పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మిర్జాపూర్(బి), ఖలీల్‌పూర్, హద్నూర్, గంగ్వార్ ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వం నమోదును ఆ సంఘం నాయకులు పాండయ్య మురళి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు పీఆర్టీయూ ఎంతో ఉప యోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాండయ్య, విజయ కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మా తాండాకు రోడ్డు వేయండి సారూ..

- వానోస్తే బురదలో నడవాలి
- అంబులెన్సు కాదు.. బైక్ కూడా రాలేని దుస్థితి
- రాంసింగ్ తాండా వాసులు వేడుకోలు

నవతెలంగాణ-కంగ్టి

> మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ.. సరైన రోడ్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని రాంసింగ్ తాండా వాసులు వాపోతున్నారు. తమ గ్రామానికి అంబులె న్స్‌లు కాదు కదా.. కనీసం బైక్ కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని బట్టి ఇక్కడి రోడ్ల పరిస్థితి ఎంతఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చని బాధను వెలిబు చ్చుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి.. తమ తాండాకు రోడ్డు వేయాలని కోరుతున్నారు.



కంగ్టి మండలంలో కొత్తగా ఏర్పడిన జీర్గితాండా గ్రామపంచాయతీలో రాంసింగ్ తాండా ఉన్నది. మండల కేంద్రానికి కేవలం కూతపెట్టు దూరంలో ఉన్నప్పటికీ.. ఈ తాండాకు సరైన రవాణా మార్గం లేదు. దాంతో తాండా దాటి బయటికి రావాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరీ ఘోరంగా తయారవుతున్నది. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా తాండాకు రావట్లేదని స్థానికులు వాపోతున్నారు. దాంతో ప్రజల ప్రాణాలకే ప్రమా దం వాటిల్లుతున్నదన్నారు.సమస్యలతో సతమతమ వుతు న్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని.. నేడు కూడా ఏ ఒక్కరూ



పట్టించుకోవట్లేదని తాండా వాసులు వాపోతున్నారు. ఆసుపత్రికి వెళ్లాలంటే వృద్ధులను, రోగులను బైక్‌లపై తీసుకెళ్ళున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలంలో కనీసం ఎడ్లబండి సైతం నడవలేనంత బురుదమయంగా ఈ రోడ్డు మారుతున్నదన్నారు. తద్వారా పశువులు, ప్రజలు కూడా ఆ బురదలో నడుస్తుంటే మోకాలి లోతులో కూరుకు పోతు న్నామని వాపోతున్నారు.మరోపక్క తాండాలో కరెంటులేక నెల రోజులవుతుందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు సీసీరోడ్లు సైతం లేకపోవడంతో రాత్రి పూట బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్ళదిస్తున్నామని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని సర్వే చేసినా.. పనిమాత్రం జరగలేదు. కనీసం ఇప్పుడైనా సమస్యలను పరిష్కరించాలని తాండావాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షం పడితే అంతే సంగతులు..



వర్షం పడితే ఈ రోడ్డుగుండా ప్రజలు, పశువులు తిరగలేనంత బురదమయంగా మారుతున్నది. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయించాలి.. అదేవిధంగా తాండాలోని ఇతర సమస్యలను పరిష్కరించాలి. లేని యెడల తాండా వాసులతో కలిసి ధర్నా చేస్తాం.

– సురేష్,
లంబాడి హక్కుల సమితి సంఘం జిల్లా అధ్యక్షులు



ఇరిగేషన్ కార్యాలయాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్

నీటి పారుదల శాఖ సంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ ధర్మ, సూపరింటెండెంట్ ఇంజనీర్ యేసయ్యలు జహీరాబాద్ ఇరిగేషన్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన వారు మొదటిసారిగా జహీరాబాద్ కార్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో స్టాఫ్ పనితీరు, ఇరిగేషన్ ప్రతిపాదనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఝరాసంగం మండలం ఏడాకులపల్లి, కొత్తూరు వాగు ప్రాజెక్ట్, రాయికోడ్ మండలం ఇందూర్‌లోని బొగ్గులంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, జహీరాబాద్ మండలం కొత్తూరులోని నారింజ ప్రాజెక్ట్, కోహిర్ మండలం గోటిగార్పల్లిలోని పెద్ద వాగు ప్రాజెక్ట్ లను సందర్శించారు. స్థానిక అధికారులు పంపిన ప్రతిపాదనల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సిబ్బంది జానకిరామ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి రికార్డుల మార్పుపై గ్రామస్తుల ఆందోళన

- తూతూ మంత్రంగా డీఎల్పీఓ విచారణ
- మీడియాను అనుమతించని వైనం..
- పంచాయతీ కార్యదర్శి, ఎంపీవోలపై

బాధితుల ఆగ్రహం

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో గల గ్రామ కంఠంలోని ఖాళీ స్థలాలను, గ్రామానికి చెందిన కొంతమంది పాత ఇంటి నెంబర్లను ఇతరుల పేర్ల మీద చేయడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డీఎల్ పివో అమృత, ఎంపిడివో సుధాకర్‌లు శుక్రవారం విచారణ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపీఈవోల కుటుంబ సభ్యులు పేర్లపై కూడా గ్రామంలోని ఖాళీ స్థలాలను కేటాయించి వాటికి ఇంటి నెంబర్లను ఇవ్వడం బహిర్గతం అవడంతో గ్రామంలోని కొంతమంది బాధితులు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ అధికారులు గ్రామంలో ఏ పని చేసినా డబ్బులు ఇచ్చేంత వరకు పనులు చేయడం లేదనీ గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో డివిజనల్ పంచాయతీ అధికారి గ్రామంలో పలువురి బాధితుల ఇండ్లను పరిశీలించి పూర్తిస్థాయి విచారణ చేయకుండానే వెను తిరగడం పట్ల గ్రామస్తులు ఆమెపై తీవ్రంగా విమర్శించారు. 30 ఏండ్ల నుంచి తమ తాతల పేర్లు మార్చాలని స్థానిక అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు చేసిన చేయకుండా జాప్యం చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం గ్రామంలో లేని వారిపై కొత్తగా ఇంటి నెంబర్లను కేటాయించడం ఏమిటని వారు అధికారులను ప్రశ్నించారు. దాంతో అధికారులు, బాధితులకు మధ్య కొంత వాగ్వివాదం జరగడంతో స్థానిక ఎస్సై నరేష్ గ్రామానికి చేరుకొని గ్రామస్తులను శాంతింపజేశారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకునీ అధికారులు విచారిస్తున్న తీరును పరిశీలిస్తుండగా.. మీడియాకు అనుమతి లేదనీ ఇక్కడి నుంచి మీరు వెళ్లిపోవాలని డీఎల్‌పీఓ హుకుం జారీ చేశారు. విచారించిన అనంతరం సమాచారం ఇస్తానని చెప్పి మీడియా ముందుకు రాకపోవడంతో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి



స్థానిక క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 43 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సదాశివపేటకు చెందిన 13మంది లబ్ధిదారులకు రూ.447500, సదాశివపేట మండలానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు రూ.211500, కొండాపూర్ మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.370000, కంది మండలం 3 మంది లబ్ధిదారులకు రూ.106000, సంగారెడ్డి పట్టణానికి చెందిన ఓ లబ్ధిదారునికి రూ.22500, సంగారెడ్డి మండలంలోని ముగ్గురు లబ్ధిదారులకు రూ.75500, ఇతర ఇద్దరు లబ్ధిదారులు రూ.22000 చెక్కులను అదజేశారు. ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించడంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముందున్నారని సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరిరెడ్డి, శివరాజ్ పాటిల్, చింతా గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మ్యాకం విఠల్, చక్రపాణి ,పట్టణ అధ్యక్ష ులు ఆర్. వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పాండు, రుక్ముద్దీన్, శ్రీధర్ రెడ్డి, శంకర్ గౌడ్, కృష్ణగౌడ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



వనమహెూత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వనమహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మేళసంగం, తాటిపల్లి గ్రామాల్లో శుక్రవారం అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకిరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా జెడ్పీసీఈఓ మాట్లాడుతూ.. వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సమయం వృథా కాకుండా వెంటనే మిగతా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశిం చారు. అవెన్యూ ప్లాంటేషన్, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు పెద్ద ఎత్తున నాటాలన్నారు. వన మహెూత్సంలో పెద్ద మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామాచారి, ఎంపీడీఓ డాక్టర్ హరినందన్‌రావు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సతీష్‌కుమార్, మాజీ సర్పంచులు అంజిరెడ్డి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వాణి, సరిత, నాయకులు రసూల్ పటేల్, కుతుబోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా ఇబ్బందులను పరిష్కారించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

నీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్‌లకు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలతో పాటు పోతిరెడ్డిపల్లి 11 ,12 వార్డుల్లో గత కొన్ని రోజులుగా నల్లాల్లో మంచి నీరు రావడం లేదన్నారు. దాంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనె నీటి సరఫరాలో ఇబ్బందులు పరిష్కరించి గతంలో సరఫరా చేసి నట్లు సంగారెడ్డి పట్టణంలో గృహలకు నల్లాల ద్వారా మంచి నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతా లోన్‌లపై విచారణ

నవతెలంగాణ-మనూర్



మాగి చక్కర కర్మాగార యాజమాన్యం చెరుకు రైతుల పేరుపై.. రైతులకు తెలియకుండా లోన్లు తీసుకున్నారన్న ఆరోపణలపై మండలంలోని అతిమ్యాల గ్రామంలో అధికారులు శుక్రవారం విచారణ చేశారు. వ్యవసాయ శాఖ డీఏఓ అంబికా సోని, ఏడీఏ నూతన్ కుమార్, మాగి షుగర్ కెన్ జీ.ఎం వెంగల్‌రావు, ఏజీఎం ప్రభాకర్‌రెడ్డిలు రైతులతో విచారణ చేశారు. అయితే చెరకు పంటకు కావాల్సిన ఫర్టీలైజర్ మందులను మాగి కంపెనీ నుంచి రైతులకు ఇచ్చేవారు. రైతు పేరు పైన ఉన్న భూమిని అగ్రిమెంట్ చేసుకొని.. వారి పేరున బ్యాంకు లోన్ తీసుకుని వాటిని పంపిణీ చేసేవారు. చెరకు పంట పైన రైతు అప్పు కట్ చేసి మిగతా డబ్బులు వారి ఖాతాల్లో జమ చేసేవారు. నిజామాబాద్ జిల్లాలోని ఓ బ్యాంకు నుంచి కొన్నేండ్లుగా కంపెనీ లావాదేవీలు చేస్తూ వస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం రైతురుణ మాఫీ చేయడంతో.. రైతుల పేరు పైన బ్యాంకులో బాకీ విషయం బయటపడింది. దాంతో బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా.. రైతులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ విషయాన్ని పై అధికారులకు వివరించి.. న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్, నాగిలిగిద్ద ఏఓలు శ్రీనివాస్‌రెడ్డి వెంకటేశం, ఏఈఓలు మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యా లయం జూనియర్ అసిస్టెంట్ హనుమంతరావుకి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షులు వెంకట రాజం, ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాదు లు మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది పనిచేస్తున్నారన్నారు.అను నిత్యంప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న కార్మికులకు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులు జారీ చేయాలని.. ప్రమాద వశాత్తు కార్మికుడు మరణిస్తే అతనికి 10 లక్షల రూపాయలు సహజ మరణం పొందితే ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి శివశంకర్ జిల్లా నాయకులు శంకరప్ప, భవనిర్మాణ కార్మికులు అమృతమ్మ, లక్ష్మి, తుల్జమ్మ, లలిత, మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

వెండికోల్‌లో బీజేపీ మండల స్థాయి సమావేశం

నవతెలంగాణ-చౌటకూర్



సంగారెడ్డి జిల్లా బీజేపీ కమిటీ పిలుపు మేరకు చౌటకూర్ మండల కార్యవర్గ సమావేశాన్ని వెండికోల్ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్ని కలు, మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై చర్చిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జగన్నాథం హాజరై మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, అందోల్ మండల అధ్యక్షులు శివ చందర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని మండల బీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఆప్రమాధి ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ.. కామారెడ్డిలో ఎన్నికల సభలో బీసీ రిక్రియేషన్ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. 23 శాతంగా ఉన్న స్థాని క సంస్థల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చినా.. దాని ఊసే లేదన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి ఆప్రమాధి ఎల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు జి కృష్ణ, ఓబిసి ఉపాధ్యక్షులు వై. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది కాబట్టి ఇంటి ప్రదేశాల్లో చెత్తచెదారం లేకుండా నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సురేష్ సూచించారు. హద్నూర్, రాజోల గ్రామాల్లో వర్షం నీరు నిలిచి అపరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధి సోకినట్టు తెలిపారు. కాబట్టి వర్షాకాల ంలో నీరు నిల్వ లేకుండా చూసుకో వాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాజోల గ్రామంలో వ్యాధులు సోకకుం డా అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ సెక్రెటరీ నందీశ్వర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ధనరాజ్, నందీశ్వర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

బస్టాండ్‌ను తనిఖీ చేసిన ఆర్‌డిఓ రమాదేవి





నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్‌ను ఆర్‌డిఓ రమాదేవి తహశీల్దార్ శ్రీనివాస్, డిపో మేనేజర్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్యంతో పాటు అక్కడ వున్న దుకాణాలలో అమ్ముతున్న వస్తువుల ధరలు, వాటి కాలపరిమితిని పరిశీలించారు. మరుగుదొడ్ల వద్ద అపరిశుభ్రంగా వున్న చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని డిపో మేనేజర్‌కి సూచించారు. మరుగుదొడ్ల వాడకంపై స్త్రీ, పురుషుల ఎవరి వద్ద కూడా యూజర్ చార్జీలు తీసుకోరాదని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని చెత్తను వెంటనే తొలగిస్తూ మునిసిపాలిటీ వారికి ఇవ్వాలని సూచించారు. తినుబండరాల నాణ్యత బాగుండాలని చెప్పారు. అక్కడే ఉన్నా ప్రయాణీకులతో మాట్లాడుతూ సౌకార్యాలను బస్సు సమయపాలన గురించి అడిగి తెలుసుకున్నారు.

సీపీఆర్ విధానంపై కేఎన్ఆర్ బృందానికి అవగాహన



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గుండెకు సంబంధించిన సీపీఆర్ విధానంపై కేఎన్ఆర్ బృందానికి సంగారెడ్డి సహారా హాస్పిటల్ వైద్యులు ధీమంత్ రెడ్డి సౌరబ్‌లు అవగాహన కల్పించారు. శుక్రవారం పెద్ద శంకరంపేట పరిధిలోని ఓఎంఆర్ సెంటర్లో ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సమగ్ర సీపీఆర్ విధానంపై మార్క్ డ్రిల్ శిక్షణ విజయవంతంగా నిర్వహించారు. సీపీఆర్ టెక్నిక్‌లపై ప్రయోగాత్మకంగా ప్రదర్శనతో పాటు శిక్షణ అందించారు. గుండెకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా ప్రతిస్పందించడానికి, సురక్షితమైన ఈ సెషన్ లక్ష్యాన్ని కేఎన్ఆర్ బృందానికి వివరించారు. సీపీఆర్ గురించి అవగాహన ఉంటే మనం నిండు ప్రాణాన్ని కాపాడవచ్చని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎస్ మేనేజర్ కాజా మైనదిన్ కేఎన్ఆర్ సిబ్బంది బాలరాజు శివకుమార్ ఐఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవానికి హాజరుకావాలంటూ ఎంపీలకు ఆహ్వానం





నవతెలంగాణ-మనోహరాబాద్

ఆషాడమాసం గ్రామ దేవతలకు జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలంటూ ఇద్దరు ఎంపీలకు ఆహ్వాన పత్రికలను అందజేసినట్టు బీజేపీ రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌లు తెలిపారు. మనోహరాబాద్ మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్లాక ల్‌లో ఆషాడమాసం పురస్కరించుకుని ఈనెల 28న ఆదివారం గ్రామదేవతలకు జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలంటూ శుక్రవారం హైదరాబాద్‌లోని మెదక్ ఎంపీ రఘునందన్ రావ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటేల రాజేందర్‌లను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసినట్టు వారు తెలిపారు. ఎంపీలు బోనాల ఉత్సవాలకు హాజరవుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీలను కలిసిన వారిలో మాజీ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శిసుధాకర్‌రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దత్తు ప్రకాష్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య రాకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు





నవతెలంగాణ- కౌడిపల్లి

గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలని మండల అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేపట్టారు. రికార్డులను పరిశీలించి మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రజల వద్ద ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణల మేరకు వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులు 12000 పైగా ఉన్నాయన్నారు గత నెలలో ఐదువేల దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. మిగతా దరఖాస్తులను వచ్చే నెలలో పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వచ్చే నెలలో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని అధికారులు అంతా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎంపీడీవో కార్యాలయంకు సంబంధించి రిపోర్టును అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌కు సూచించారు. అనంతరం మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ కాలనీ మహిళలతో ఆయన వర్షాకాలంలో పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. కుండ్లు, బ్యారెల్, నీటిని నిలువ ఉంచకూడదని రోజువారి నీటిని వాడుకోవాలని సూచించారు. రోడ్ల పైన గుంతలలో నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. గ్రామాల్లో ఉండే నీటి ట్యాంకులలో ప్రతి నెలలో మూడుసార్లు శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీహరి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వెంకటేశం, కంప్యూటర్ ఆపరేటర్లు కన్నయ్య, దేవులపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- ఆగస్టు 2వ తేది వరకు చివరి గడువు
- రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు మిగిలిన సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. కౌడిపల్లి మండలానికి చెందిన విద్యార్థినులు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు బర్త్ సర్టిఫికెట్ రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తు ఆగస్టు 2 వరకు సమర్పించాలన్నారు. కౌడిపల్లి మిని గురుకులంలో ఒకటవ తరగతిలో 06 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ విద్యాబోధన ఉంటుందని చెప్పారు.

మున్సిపల్ ఉద్యోగులకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో యుడిఆర్ఐగా విధులు నిర్వర్తించిన బట్టి రమేష్, సీనియర్ అకౌంటెంట్ సంతోషిరాణీ లకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, వారు తూప్రాన్ మున్సిపల్‌లో చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మెన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, చింతల రవీందర్ రెడ్డి, జిన్నా భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఖాజా మోయినుద్దీన్, మేనేజర్ రఘువరన్, మున్సిపల్ ఉద్యోగులు దుర్గయ్య, వినోద్, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీవోగా ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-నిజాంపేట

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీవోగా ప్రవీణ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మెదక్ డిపిఓ ఆఫీస్ నుంచి నిజాంపేటకు ఎంపీవోగా బదిలీపై వచ్చామన్నారు. మండలంలోని గ్రామాలలో అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

ముమ్మరంగా కొనసాగుతున్న మహంకాళి జాతర ఏర్పాట్లు





నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని మహంకాళి జాతర సమీపిస్తున్నందున ఆలయం దగ్గర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న గుంతలను మట్టి పోసి, డోజర్ ట్రాక్టర్‌తో చదునుచేశారు. అమ్మవారి ఆలయాన్ని రంగులతో, పూలతో సర్వాంగసుందరంగా అలంకరణ చేస్తూ సుందరీకరించారు. శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ సురేష్ కుమార్



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని వాడవాడలా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నిజాంపేట గ్రామ ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలంలో దోమ కాటు వలన అనేక వ్యాధులు సంభవిస్తాయని డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. రాత్రి నిద్రించేటప్పుడు దోమతెరలను వాడాలన్నారు. తమ ఇండ్ల చుట్టూ మురికి నీరు చెత్త చెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల ముందరగాని పక్కకు గాని గుంతలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, ఆశా వర్కర్ బండారి అనిత, లక్ష్మి, కొమ్మాట బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన పుల బోయిన రవి అన్న పులబోయిన రాజు ఇటీవల బోర్ మోటార్ మరమ్మత్తు చేస్తూ ప్రమాద వశాత్తు బావిలో పడి మరణించాడు, విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన పుల బోయిన రవి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ, దుంపల రాజు, మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నూతన కార్యవర్గం నియామకం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

మండల కేంద్రంలో మండల పార్టీ బీజేపీ అధ్యక్షులు పోగుల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని నియమించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎస్ కొండాపూర్ గ్రామానికి చెందిన జగ్గారి బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, దశరథ్, సీనియర్ నాయకులు మూర్తి శంకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, గ్రామస్థాయి నాయకులు తాటికొండ రవి, జంగం శ్రీనివాస్, సత్యం, సర్దార్, పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన









నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండల పరిధిలోని ఎస్ కొండాపూర్ గ్రామ ప్రత్యేక అధికారి, ఉప తహసిల్దార్ మహేందర్ గౌడ్ శుక్రవారం గ్రామంలో పర్యటించారు. వాడవాడలో తిరిగి పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో గల పురాతన మంచినీటి చేత బావిలో ఆయిల్ బాల్స్ వేసి లార్వా ప్రివెంట్ చర్యలు చేపట్టారు. పంచాయతీ సిబ్బందితో పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో నీటి నిల్వలు ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీటితో కాలకృత్యాలు తీర్చుకోవాలని సూచించారు. నీళ్ల నిల్వ చేయడం వలన నీటిలోని లార్వాలతో పురుగులు ఏర్పడతాయన్నారు. పరిసరాలు అపరి శుభ్రంగా ఉండడం వలన ఈగలు దోమలు వ్యాపించి ప్రజలు అనేక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి యోగేశ్వర్. అంగన్వాడి టీచర్లు శారద, లక్ష్మి అనిత, గ్రామ పంచాయతీ కార్మికులు ఇశాఖర్, లాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట, చల్మెడ, గ్రామాలలో శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారులు స్థానిక తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామలలోఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ వర్షాకాల నేపథ్యంలో గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని. గ్రామలలో శానిటేషన్ నిర్వహిస్తున్నామని.ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం, కొబ్బరి బొండాలు, నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

వర్షా కాలంలో విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పాత టైర్లలో నీరు నిలువ ఉంటే దోమలు పెరగడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని వివరించారు. కాచి వడబోసిన నీటినే తాగాలని,వేడి వేడి ఆహారాన్నే తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు వస్తె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ పద్మా, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, విద్యుత్ లైన్మెన్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -చిన్న శంకంపేట.

మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో దామోదర్, మెడికల్ ఆఫీసర్ సాయి సింధు ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే అవగాహన కార్యక్రమాలు మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సీజన్లు వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షం నీటిని డ్రమ్ములలో గాని బకెట్లో గాని నీటిని నిలువ ఉంచకూడదన్నారు. ఈగలు దోమల కారణంగా లార్వాలుగా ఏర్పడి ప్రజలకు డయేరియా, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు సోకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన
- గత ప్రభుత్వ ఆనవాయితే కొనసాగుతుంది
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ ఆరోపించారు. బడ్జెట్‌లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ బడ్జెట్ లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ గత బడ్జెట్ లో విద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయించింది. అది ప్రస్తుతం రూ.21,292కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ దాని ఊసే ఈ బడ్జెట్‌లో లేదని వాపోయారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు దాని గురించి చర్చే లేదన్నారు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుందని, వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యను ఎలా అభివృద్ధి చేస్తుందో తెలపాలన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఈ బడ్జెట్ లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కు నిధులు కేటాయించలేదన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ టౌన్ బాధ్యులు భను, కార్తీక్, రావి బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బురద రోడ్డుపై నాట్లు వేసి రైతుల నిరసన





నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రం నుంచి శాలీపేట్ వరకు ఉన్న రోడ్డును నూతనంగా బీటీ రోడ్డుగా నిర్మిస్తున్న లింక్ రోడ్డు కురుస్తున్న వర్షాలకు బురద మయమై అధ్వాన్నంగా మారింది. శుక్రవారం రోడ్డు పై వరి నాట్లు వేసి పరిసర రైతులు నిరసన తెలిపారు. ఇటీవల ఈ రోడ్డు నిర్మాణానికి తాజా మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి దాదాపు రూ.18 లక్షలు మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. రోడ్డు విస్తరణ కొరకు రైతులకు సహకరించాలని కోరగా, రైతులు రోడ్డు వెడల్పు చేయడానికి ఒప్పుకున్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ మొరం మట్టిని వేసి, మిగతా పనులను గాలికొదిలేసాడు. మోరం వేయడానికి ముందు రోడ్డుపై కనీసం ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడానికి వీలుగా ఉండేదని, మోరం వేసిన అనంతరం కనీసం కాలి నడక కూడా సాధ్యం కాకుండా, మోకాలు లోతు బురద పేరుకు పోయిందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పరిస్థితి దారుణంగా మారిందని, రోడ్డు వేస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని ఆశ పడితే తమ ఆశ అడియాశే అయ్యిందని, తమకు పాత రోడ్డే బాగుండేదంటున్నారు. వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఆ దారిగుండా వెళ్ళాలంటే, మందు బస్తాలు ఇతర సామాన్లు తీసుకువెళ్ళలేక పోతున్నామని బాధను వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ఎంపీ, ఎంఎల్ఏలు చొరవ తీసుకుని వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని, తమ సమస్యను పరిష్కరించాలని, వీలైనంత త్వరగా మంజూరు అయిన బీటీ రోడ్డు నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు ఘనాపురం స్వామి రెడ్డి, తూముల సుభాష్ రెడ్డి, గౌడ సందీప్ గౌడ్, వట్టేపు రాజు, దొంతి స్వామి, జింక యాదగిరి పాల్గొన్నారు.

గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలి

- మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గ్రామాలలో పారిశుద్య కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలని పెద్ద శంకరంపేట మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని, మురికి కాలువలు శుభ్రం చేయించాలన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ఫాగింగ్ చేయించాలని సూచించారు. గ్రామాలలోని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఎంపీ ఓ వెంకట్ రాములు సూపరిండెంట్ షాకత్ అలీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- అంటువ్యాధులు ప్రభల కుండా జాగ్రత్తలు పాటించాలి
- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-మనోహరాబాద్

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జ్ఞానేశ్వర్ సూచించారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతి కాళ్ళాకల్, మనోహరాబాద్ మండలం కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి సమీపంలో ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరిబోండాలలో నీరు నిలువ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో వర్షాలతో వీధులలో పిచ్చి మొక్కలు పెరుగుతాయని, అలాగే చెత్తా చెదారాన్ని రోడ్లపై వేయడంతో అక్కడ చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు ప్రభలే ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పరసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, పీహెచ్‌సి డాక్టర్ వికాస్‌తో పాటు వైద్య సిబ్బంది, కార్యదర్శి రూపాగౌడ్, ఆశా, అంగన్వాడి వర్కర్‌లు పాల్గొన్నారు.

రైతులు భూగర్భ జలాలు పెంపొందించుకోవాలి

- నీటి గుంతలను నిర్మించుకోవాలి



నవతెలంగాణ-టేక్మాల్

కరువు నివారణ, భూగర్భ జలాలు పెంచేందుకు రైతులు తమ పొలాల వద్ద (ఫాంపండ్) నీటి నిల్వ గుంతలను ఉపాధి హామీలో నిర్మించుకోవాలని ఏపిఓ పాల్ తెలిపారు. గురువారం టేక్మాల్ మండలం హెచ్ ఏంపల్లి తో పాటు , మండలంలో పలు గ్రామాలలో ఫాంపండ్ గుంతల నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావం పరిస్థితుల కారణంగా, పలువురి రైతుల బోర్లు నీటి గ్యాప్ ఇస్తున్నాయని దీంతో పంటలకు సరియైన రీతిలో నీరు అందడం లేదన్నారు. దీంతో నీటి నిల్వ గుంతలు నింపి నిల్వ ఉన్న నీటిని మోటార్ ద్వారా పంటలకు నిండుగా అందివ్వ వచ్చని తెలిపారు. 15ఐ15 సైజ్ కు రూ.2.15 లక్షలను ఉపాధి ద్వారా చెల్లిస్తామన్నారు. చేపలు పెంచాలని ఆసక్తి ఉన్నవారు. చేపల చెరువు కూడా నిర్మించుకోవాలని అలాగే పండ్ల తోటల పెంపకం ద్వారా ఎలాంటి పెట్టుబడులు లేకుండా ప్రతి సంవత్సరం ఎక్కువ దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏ శశికల, ఎఫ్ ఏ మోతిలాల్, రైతులు లక్ష్మణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు తపాలా సేవలు అందించాలి

- సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్, శంకర్



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పల్లె పల్లెకు గడపగడపకు తపాలా పొదుపు పథకాలను తీసుకువెళ్లడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్టు తపాల శాఖ సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్, శంకర్‌లు తెలిపారు. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజరాన్ పల్లి గ్రామంలో తపాలా సేవల సమీకృత సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలపై ఇంటింటి ప్రచారం ర్యాలీ విద్యార్థులతో నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలందరూ తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా కల్పిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తపాల శాఖ పొదుపు పథకాలను వివరించి ఖాతాలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విట్టల్, మాజీ ఉప సర్పంచ్ రాములు, తపాలా ఉద్యోగులు విజయ్ కుమార్, మానయ్య, బీరప్ప, గంగారం నెహ్రూ నిరంజన్ రాఘవేందర్, సవిత, అనంతం, ఉపాధ్యాయురాలు శ్వేత విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకుల



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. హనుమంతరావు నివాసంలో శుక్రవారం చిన్న శంకరంపేట మండలానికి చెందిన నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి, గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాజసింగ్, అంచనూరి రాజేష్, వినోద్, సంతోష్, కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

పంటల వివరాల సేకరణ

- వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులు పండిస్తున్న పంటల వివరాలను వ్యవసాయ అధికారులు స్వాతి, సుభాష్‌లు సేకరిస్తున్నారు. కమలాపూర్. బూరుగుపల్లి గ్రామాలలో వ్యవసాయ అధికారులు తమ పంట పొలాలలో రైతులు ఏ రకమైన పంటలు పండిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

• గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదిన నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ కోరారు. శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి శ్రీరాములు , మండల పంచాయితీ అధికారి శ్రీనివాసరావుకు చలో హైదరాబాద్‌కు వెళ న్న సందర్భంగా అనుమతి కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీ, వో నెంబర్ 51 సవరించాలని పాత పద్ధతిలోనే కేటగిరీలను కొనసాగించి జీ, వో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు సవరించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న వేతనాలు తక్షణమే ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాలలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెలుగని పోరాటాలు

• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజు కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యారంగ సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తుంది ఎస్ఎఫ్ఐ అని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజు కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో సంజీవని పారామెడికల్ కళాశాలలో కాలేజీలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పోరాడుతున్నామన్నారు. మధ్యాహ్న భోజనం అందించాలని, ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐలో చేరి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేయాలన్నారు. కళాశాల కమిటీ సభ్యులుగా అభి, ఉమేష్, రమేష్, మహేష్, రాజు, రాకేష్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ- సిద్దిపేట



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 7.3 శాతం నిధులు కేటాయించడం విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మండిపడ్డారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించినందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి, బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ పరిస్థితుల గురించి ఏమాత్రం అసెంబ్లీలో చర్చ చేయకుండా, ఇష్టానుసారంగా నిర్వహించి, బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు 7.3 శాతం ఏమాత్రం సరిపోవన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే బడ్జెట్ లో నిధుల కొరత పెట్టి, సంపన్నులకు ఊడిగం చేస్తుందని, బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నట్లు కనబడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కొరత పెడుతుంటే విద్యార్థులు ఎలా చదువుకుంటారని, ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఫీజురియంబర్స్మెంట్ కు, నల్లబోర్డు మీద రాసే చాక్ పీసులకు సరిపోతాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల అభి, లక్ష్మణ్, అజయ్, అరుణ్, నవీన్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



జిల్లా పౌర సంబంధాల శాఖ సిద్దిపేట జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భూపాల్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరిని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రవికుమార్, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ తిరుపతి నాయక్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శిక్షణా పొందుతున్న విద్యార్థులకు సూచించారు. దేశ వ్యాప్తంగా మొక్కలు నాటలన్న యూనియన్ బ్యాంక్ వారి పిలుపు మేరకు పట్టణంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్‌లో యూనియన్ రీజనల్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 500 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం కాదు, అవి పెరిగి ఫలాలు అందించే వరకు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగమై, పచ్చదనం పెంపుకు ముందుకు రావడం పట్ల బ్యాంకు వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వికాస్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ రాఘవ, శిక్షణ కేంద్రం డైరెక్టర్ రాజ లింగం తదితరులు పాల్గొన్నారు.

హైనా దాడిలో గొర్రెలు మృత్యువాత


నవతెలంగాణ-మద్దూరు



హైనా దాడిలో 14 గొర్రెలు మృత్యువాత పడి ఆరు గొర్రెలు గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని కేజే ఎస్ షిప్ ఫామ్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. కేజేఎస్ షిప్ ఫామ్ యజమాని ఎండి సాదిక్, తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకువెళ్లి రాత్రి గొర్రెల ఫామ్‌లో తోలి ఇంటికి వచ్చి ఉదయం వెళ్లేసరికి 14 గొర్రెలు మృత్యువాత పడినట్లు ఆరు గొర్రెలకు గాయాలైనట్లు బాధితుడు తెలిపారు. గొర్రెలపై హైనా దాడి చేయడంతో గొర్రెలు మృత్యువాతకు గురైనట్లు, దీంతో రూ. 2 లక్షల నష్టం వాటిలినట్లు బాధితుడు బోరున విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలి


నవతెలంగాణ-మర్కుక్



గ్రామాలలో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించాలని చేబర్తి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాల వర్కర్లు మహిళలకు అవగహన కల్పించారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్లు,అశావర్కర్లు ఇంటింటికీ తిరుగుతూ నీల్వ వున్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తూ సీజన్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచర్లు స్వప్న,రాణి, అశాలు లతా,ధనలక్ష్మి తదితరులున్నారు.

మర్కుక్ తహశీల్దారుగా ఆరిఫా

నవతెలంగాణ-మర్కుక్




మర్కుక్ తహశీల్దారుగా షేక్.ఆరిఫా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో డివోగా విధులు నిర్వర్తించిన ఆమె బదిలీపై వచ్చారు. మర్కుక్ తహశీల్దారుగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ రావు గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో డివోగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మర్కుక్ మండలంలోని రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాన్నన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

• మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి


నవతెలంగాణ- గజ్వేల్



సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 4, 10 వ వార్డులలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రతను పప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి గుప్తా అన్నారు. మురుగునీటి గుంతలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల వల్ల వ్యాధులు ప్రభలుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసయ్య, కౌన్సిలర్స్ రహీమ్, పంబల అర్చన శివకుమార్,బొగ్గుల చందు, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, మున్సిపల్ ఏఈ శ్రీధర్ రెడ్డి, మెప్మా సరిత, వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం మన అందరి భాద్యత

నవతెలంగాణ-నంగునూరు





మొక్కలు పెంచడం మన అందరి బాధ్యత అని ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్, గ్రామ ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు తెలిపారు. శుక్రవారం నంగునూరు మండలం వెంకటాపూ ర్, అప్పలాయచెరువు గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమ ంలో పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

రైతులను ఆయిల్ పామ్ తోట పెట్టుకునేలా ప్రోత్సహించాలి

• జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్





రైతుల వద్దకు వెళ్లి ఆయిల్ ఫామ్ తోట పెట్టుకునేలా రైతులను చైతన్య పర్చాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయిల్ ఫెడ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 4000ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆయిల్ పాం కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెల లోపూ పూర్తి అవుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలిపి ప్రేరణ కల్పించాలన్నారు. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చేయాన్నారు. రైతులకు ఆయిల్ ఫాం గురించి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను, ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో వీక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు సూచించారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్లించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ కన్సల్టెన్సీ అధికారి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రస్మ ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీ





నవతెలంగాణ-సిద్దిపేట

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకొని దాదాపు 3500 మంది విద్యార్థులతో బీజేఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు కార్గిల్ జవానులకు నివాళులు అర్పిస్తూ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట డిసిపి మల్లారెడ్డి బీజేఆర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ధరించి, నినదిస్తూ పాత బస్టాండ్ వరకు చేరుకున్నారు. తదనంతరం పాత బస్టాండ్ వద్ద కార్గిల్ పోరాటం చేసిన వీర జవానులకు సిద్దిపేట డిసిపి, ఏసీపి మధు, సిద్దిపేట ప్రైవేట్ స్కూల్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి, జిల్లా ప్రతినిధులు కార్గిల్ వీర జవాన్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిసిపి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి దేశభక్తి, సేవనిరతిని ఉద్బోదించాలని తెలిపారు. సమాజం నాకేమిచ్చిందనే బదులు సమాజానికి మనం ఏం చేశామో ప్రతి వ్యక్తి గుర్తెరిగి మసులుకోవాలన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, శ్రీకాంత్, సత్యం, సంపత్ కుమార్, రమేష్, సంతోష్ కుమార్, వెంకటేష్, సంతోష్, ఎజాస్ అలీ, సునైనా, స్వామి దాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) లోని ఎన్.సి.సి. విద్యార్థుల ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీర జవానులకు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్. గణపతి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం ముగిసిన్ నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందన్నారు. నాడు మన సైన్యం చేసిన ధైర్య సాహసాలు అమోఘమైనవని ఆయన కొనియాడారు. దేశ భద్రతా విషయంలో యన్.సి .సి విద్యార్థులు కూడా క్రియాశీలకమైన పాత్రను పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ బాలరాజు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్ రమేష్ బాబు, విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ వై. రామచంద్రం, డాక్టర్ పెద్దిరాజు, డాక్టర్ కవిత, విష్ణు, ఓం. ప్రకాష్, ఎన్. సి. సి. విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-మద్దూరు



ఇంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ నిరసనగా మద్దూరు మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చేర్యాల వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను, ఎనిమిది మంది ఎమ్మెల్యేలను, గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి చూపించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలకు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, మండల కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ బచ్చల శ్రీనివాస్ , తాళ్లపల్లి వీరేందర్, మద్దూరు మండలం యూత్ ప్రధాన కార్యదర్శి మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు నవీద్ . నాయకులు చెట్కూరి శ్రీశైలం బండారి ఆంజనేయులు, ఎల్ ఎస్ నారాయణరెడ్డి, బూరుగు రాజు, ఫాసి మహమ్మద్, గజ్జెల మైపాల్ రెడ్డి, అందే సురేష్, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రబచ్చల శ్రీకాంత్, పాల్గొన్నారు

కొండపాక ఫిషరీస్‌కు రూ.10 లక్షల గ్రాంటు మంజూరు

నవతెలంగాణ-కొండపాక



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్న కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీకి పది లక్షల ఈక్విటి గ్రాంటు మంజూరైనట్లు సంస్థ సీఈవో నారదాసు ఈశ్వర్ తెలిపారు. ప్రకృతి పర్యావరణ సంస్థ నిర్వాహణలో ఏర్పాటైన కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 500 మంది ముదిరాజ్ మత్స్యకారులతో రూ .10 లక్షల సభ్యత్వ వాటాధనం సేకరించినట్లు పేర్కొన్నాడు. దీనికి అదనంగా మరో రూ 10 లక్షల ఈక్విటీ గ్రాంట్ నిధులు మంజూరైనట్లు ఆయన వివరించాడు. కేంద్ర మంత్రిత్వ శాఖ -స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్షియం నేతృత్వంలో ఈ 10 లక్షల నిధిని కేటాయిస్తూ ఆర్డర్ కాపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టు ఆయన తెలిపాడు. ఈ నిధులను మత్స్య సంపద పెంచడమే లక్ష్యంగా వ్యాపార అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండపాక ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలకవర్గ ప్రతినిధులకు ప్రకృతి పర్యావరణ సంస్థకు రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు ప్రియాంక, అదనపు సంచాలకులు శంకర్ రాథోడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రాంటు నిధుల కేటాయింపుతో పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర మత్స్య శాఖ పాలనా యంత్రాంగానికి, ప్రకృతి పర్యావరణ సంస్థ యాజమాన్య, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట

• కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్.లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల ఆత్మ శాంతించాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఏక కాల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగానే సేషన్ మొత్తం ఉండకుండా బయటకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బడ్జెట్‌పై కానీ, కాంగ్రెస్ గురించి గానీ మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, ఎద్దు రాజు, సీతా బాల్, సోహెల్, సాయి కుమార్, బైరీ శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బిసి డి నుంచి ఏ లో చేర్చాలి

• ముదిరాజ్ మహసభ తెలంగాణ జిల్లా అధ్యక్షులు హేమ ధర్మ ముదిరాజ్

నవతెలంగాణ-సిద్దిపటరూరల్



ముదిరాజ్ కులస్తులను బిసి డీ నుంచి ఏ లో చేర్చాలని ముదిరాజ్ మహసభ తెలంగాణ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు హేమ ధర్మ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముదిరాజ్ మహసభ తెలంగాణ ఆధ్వర్యంలో నారాయణరావుపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హేమ ధర్మ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో చేసిన సర్వేలో వెనుకబడిన తరగతుల జనాభాలో ఎక్కువ శాతం ముదిరాజ్‌లు మత్స్య వృత్తి, తోటల పెంపకం ఇతర వృత్తుల పై జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో అభయ హస్తంలో ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలు ముదిరాజ్‌లల్లో కొంత విశ్వాసాన్ని కలగచేశాయన్నారు. రాష్ట్రంలో జనాభా సంఖ్య పరంగా ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి దానికి ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరిస్తూ బిసి ఏ చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తోట్ల పర్శరాములు, మిద్దే రవి, గాడిచర్ల నాగరాజు, మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఏల్లయ్య, వెంకట్, ముత్యం, పర్శరాములు, సుధాకర్, నారాయణ, భాస్కర్, శంకర్, రామచంద్రం, భూమయ్య, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి

• రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యలో రాణించాలని రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లద్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జిలను తన సొంత ఖర్చులతో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని. విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంచిగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకే తన వంతు సహకారంగా టై, బెల్టు, బ్యాడ్జీలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, నాయకులు దాసరి పద్మా రెడ్డి, అన్నోజు శ్రీనివాస్, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి



• కాన్గల్ సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీని రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలని కాన్గల్ సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ అయిన రైతులందరూ సంబంధిత డాక్యుమెంట్లను సొసైటీ అధికారులకు అందజేసి రుణాలను పొందాల న్నారు. సొసైటీ పరిధిలో 167 మంది రైతులకు, రూ. 55 లక్షల 83,097 సొసైటీకి రుణమాఫీ వచ్చిందని చెప్పారు. అలాగే సొసైటీలో యూరియా, గ్రోమోర్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులందరూ సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.

బంగారు ఐరావతం అవార్డు అందుకున్న తిరుపతయ్య



నవతెలంగాణ-మద్దూరు: శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జ్యోతిష్య, అర్చక, రత్నకరం, ఐరావతం బంగారు అవార్డులకు మద్దూరు రామాలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఎంపికయ్యారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో సినీ నటులు పృథ్వీరాజ్, అప్పారావులు బంగారు ఐరావతం అవార్డు తిరుపతియ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాష్ట్రస్థాయి బంగారు ఐరావతం అవార్డు రావడానికి సహకరించిన సిద్దిపేట అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు బాల బ్రహ్మాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాధుల నివారణకై డ్రై డే పాటించాలి

• మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి

నవతెలంగాణ-సిద్దిపేట



సీజన్ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ డ్రై డే పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రజలకు సూచించారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28వ వార్డులో కమిషనర్, వార్డు కౌన్సిలర్ కె.మల్లికార్జున్‌తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో, మురికి కాలువలో దోమ లార్వా నివారణకై మలాతిన్ పిచికారి చేపించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో ఇళ్ళ ముందు కంకర, గ్రానైట్ రాళ్ళు ఉండటం గమనించి వెంటనే ఇంటి యజమానిని పిలిచి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే ఉడకబెట్టిన గుడ్డు, పాలు అందిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని స్టీల్ బ్యాంక్ కేంద్రాన్ని పరిశీలించారు. బాలసదనం, శిశు గృహవసతిని పరిశీలించారు. శిశు గృహ వసతిలో సిక్ రూం, ఉయ్యాల-జంపాల గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల అరవింద్ రెడ్డి, అధికారులు మాధవి పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలు ఫ్యాషన్ ప్రపంచంలో శక్తివంతం కావడానికి, ఆర్థిక స్వావలంబన సాధించడం కోసం ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అధ్యక్షులు వడ్డేపల్లి స్వరూప రాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ బ్యూటీషియన్, మగ్గం వర్క్, టైలరింగ్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 3 నుండి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. కేవలం 30 రోజుల్లోనే కోర్స్ పూర్తి చేసుకుని, సర్టిఫికెట్ని అందిస్తామని, ఔత్సాహికులైన మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ జిరాక్స్, 2 ఫోటోలను పాత బస్టాండ్ దగ్గర గల దేవి నిలయం మొదటి అంతస్తులోని తమ కార్యాలయంలో అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885885262, 9491995033 కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

రెండు చేతులు కోల్పోయిన వెంకటేశ్ కు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన ముడికే వెంకటేశ్ గత మూడు నెలల క్రితం కరెంట్ షాకుతో రెండు చేతులు కోల్పోయాడు. దీన స్థితిలో ఉన్న వెంకటేశ్‌కు సురభి హాస్పిటల్ (మిట్టపల్లి) నాన్ టీచింగ్ స్టాఫ్ రూ.17,216 ల ఆర్థిక సహాయం అందించారు. యశోద హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ కోసం దాదాపు 10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేక మిట్టపల్లి సురభి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ లో స్కిన్ గ్రాఫ్టింగ్ సర్జరీ చేశారు. ఆర్థిక పరిస్థితిని ఆలోచించి సురభి హాస్పిటల్ యాజమాన్యం కూడా వెంకటేశ్ ట్రీట్ మెంట్‌కి సహకరించారు. ఇంకా ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

నూతన ఎంపీడీఓగా ప్రవీన్

- శాలువా కప్పి ఘన స్వాగతం పలికిన కార్యాలయ సిబ్బంది

లక్ష్మప్పకు ఘన వీడ్కోలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కే.ప్రవీన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా మోస్రా మండలం ఎంపీడీఓగా పని చేసి మండల ఎంపీడీఓ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓ ప్రవీన్‌కు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించిన లక్ష్మప్పను సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సూపరింటెండెంట్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రాధ కిషన్, జూనియర్ అసిస్టెంట్లు ప్రకాశ్ నారాయణ, సతీశ్ రెడ్డి, బాలయ్య, ఈ పంచాయితీ సిబ్బంది బోనగిరి సాగర్, ప్రసన్న, లక్ష్మన్, పంచాయితీ ప్రనీత్ రెడ్డి, సిబ్బంది శంకర్, శ్రీనివాస్ రెడ్డి,కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగస్తులకు బదిలీ సర్వ సాధారణం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



ఉద్యోగస్తులకు బదిలీ సర్వ సాధారణమని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాఖీబ్ , జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ బదిలీపై సిద్దిపేట వెళ్తున్న సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల విషయంలో మాట తప్పలేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏఐసీసీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలు అభిప్రాయాలు సలహాలు తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో పాలకులు చేసిన పాపం ఊరికే పోదని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ పథకం కింద లక్షలాది మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు ఆయన తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిరిగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజల, రైతుల మన్నలు పొందుతున్నట్లు ఆయన అన్నారు. బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్ మార్గమధ్యంలోనే వెళ్లిపోవడం బాగోలేదన్నారు. గతంలో ఆయన చేసిన పొరపాట్లు ఇంటికి పరిమితం చేశాయన్నారు. సామాజిక వర్గాలకు రేవంత్ రెడ్డి పెద్ద పీట వేసినట్లు ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలో రైతు లకు రుణమాఫీ పెద్ద ఎత్తున జరిగిందని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో చోటు దక్కిందన్నారు. దశలవారుగా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పే వ్యక్తి కాదని చేసి చూపించే నాయకుడన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోతే కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, భూమిరెడ్డి, సర్దార్ ఖాన్, రాజు, రాములు గౌడ్, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

- మాజీ జెడ్పీటీసి సింగం సత్తయ్య

నవతెలంగాణ -గజ్వేల్



సీఎం రేవంత్ రెడ్డి తన బడ్జెట్లో పూర్తిగా ప్రజాసంక్షేమాన్ని విస్మరించినట్లు ములుగు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య విమర్శించారు. శుక్రవారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు భట్టి విక్రమార్క బడ్జెట్ సరిపోతుందా అని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన కుర్చీ కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో చూస్తే . రాష్ట్రంలో 39 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగవలసిందని కేవలం 11 లక్షల మందికి ఎంపిక చేసి మిగతా రైతులను సీఎం వదులుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేయడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. 6 గ్యారంటీలు 13 హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం రావురూకుల గ్రామానికి చెందిన కనకయ్య (50) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దుబ్బాకకు తన వ్యక్తిగత పని నిమిత్తం వెళ్లి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో అప్పనపల్లి గ్రామం వద్ద ప్రమాదానికి గురయ్యాడని, తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు సిద్దిపేటకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. మృతుని కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.21,292 కోట్లు ప్రకటించడం హర్షనీయం


నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి రూ 21,292 కోట్లు ప్రవేశపెట్టడం హర్షనీయమని ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాషాద్, కాంగ్రెస్ నాయకులు ఆలకుంట మహేందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్‌లు అన్నారు. శుక్రవారం ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటానికి విద్యార్థుల చేత పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేయడం చాలా సంతోషకరన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్య రంగాన్ని పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. మూతబడిన పాఠశాలలను వెంటనే పునప్రారంభం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ధీటుగా ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. విద్య వ్యవస్థ ను ముందంజలో ఉంచాలని సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే 11వేల డీఎస్సీ పోస్టులు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనేదే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అజమత్ అలీ, ప్రతాప్ సాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

- తిరుపతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం.
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

తిరుపతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వరదరాజు పల్లి గ్రామానికి చెందిన వంగాల తిరుపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు వంగాల తిరుపతి రెడ్డి అకాల మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుంచి పార్టీ అంటే ఎంతో అభిమానంతో పనిచేసే వారని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. గ్రామాని కి చెందిన రాజవ్వ. కె, లాస్య .బి, రవి లకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గోవర్ధన గిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మండల లింగంకు గుండె ఆపరేషన్ కాగా విషయం తెలుసుకుని అయనను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు టీయార్యేస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, నాయకులు ఛత్రి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, భైరయ్య, వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నంట పరమేశ్వర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, స్వామి రెడ్డి, రాఘ వులు పాల్గొన్నారు.

చినుకు పడితే రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడే

- గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు
- దౌల్తాబాద్ మండల కేంద్రానికి రావాలంటేనే నరకయాతన
- అధ్వానంగా ఉప్పర్ పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితి

నవతెలంగాణ -రాయపోల్

ఉప్పరపల్లి గ్రామం నుంచి దౌల్తాబాద్ మండల కేంద్రం రావాలంటేనే ఉప్పర్ పల్లి గ్రామ ప్రజలు జంకుతున్నారు. ఉప్పరపల్లి నుంచి దౌల్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు సైతం ఇక్కట్లు తప్పడం లేదు. విద్యార్థులు గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప్పర్ పల్లి-దౌల్తాబాద్ రోడ్డు మరమ్మతులకు రూ.కోటి 7 లక్షలు మంజూరు చేసింది. ఉప్పర్ పల్లి గ్రామస్తులు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు అప్పటి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కానీ నేటి వరకు రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో దౌల్తాబాద్ నుంచి ఉప్పరపల్లి వరకు ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసి రోడ్లు మరమ్మతులు ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బీటీ రోడ్డుగా మార్చాలి

ఉప్పర పల్లి నుంచి దౌల్తాబాద్ వరకు గుంతలమయంగా మారిన రోడ్డును బీటీగా మార్చాలి. ప్రభుత్వాలు మారినా ఉప్పరపల్లి రోడ్డుకు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఉప్పరపల్లి నుంచి మండల కేంద్రానికి రావాలంటే గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత చదువుల కోసం ఎక్కడికైనా వెళ్లాలంటే గుంతల రోడ్డు, చిన్నపాటి వర్షాలకు రోడ్డు మొత్తం చిత్తుల చిత్తడిగా మారుతుంది. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి విన్నవించగా బీటీరోడ్డు కోసం నిధులు మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టెండర్లను రద్దు చేసింది. ప్రభుత్వం స్పందించి ఉప్పరపల్లి -దౌల్తాబాద్ మండల కేంద్రానికి వచ్చే రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

నవతెలంగాణ-నిజాంపేట



గ్రామపంచాయతీ పరిధిలోని హబీబ్ నగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి చినుకు పడితే బురద మయంగా గుంతలు ఏర్పడడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కాలనీలో సుమారు 20 ఇండ్లు ఉంటాయని వీరి సమస్యలను తీర్చే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ సమయంలోనే నాయకులకు గుర్తుకు వస్తామని ఎన్నికల తర్వాత మమ్మల్ని పట్టించుకునే వారే లేరన్నారు. గత పాలకులు మట్టి రోడ్డు పోయించారని ఈ చిన్నపాటి వర్షానికి బురదమయం కావడంతో రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి హబీబ్ నగర్ కాలనీకి సీసీ రోడ్డు మంజూరు చేసేలా కృషి చేయాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

మల్లన్న సాగర్ నిర్వాసితుల పక్షాన అసెంబ్లీలో సీఎం ప్రకటన చేయాలి

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల పక్షాన బడ్జెట్‌లో నిధులు కేటాయించి ముఖ్యమంత్రి ప్రకటన చేయడం ద్వారా నిర్వాసితులను ఆదుకోవాలని సీ ఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు మూలంగా అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయని, ప్రాజెక్టు భూసేకరణ ప్రారంభ సమయంలో గత ప్రభుత్వం చెప్పిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, నష్టపరిహారాలు గ్రామ ప్రజల కోసం నిర్మించిన కాలనీలలో సౌకర్యాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు చెప్పిన గుడికి గుడి, బడికి బడి, ఆస్పత్రులు రోడ్లు, మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముంపు బాధితుల పక్షాన స్వయంగా ఏటిగడ్డ కిష్టాపూర్‌లో దీక్ష చేసి మద్దతు తెలిపారన్నారు. అనేక బహిరంగ సభలలో ముంపు గ్రామాలకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో వారే ఉన్నందున ఈసారి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మల్లన్న సాగర్ ముంపు బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తారని భావించారని, కానీ ముంపు బాధితులకు బడ్జెట్లో న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికే ప్యాకేజీలు, నష్ట పరిహారాలు రాక అనేకమంది ముంపు గ్రామాల నిర్వాసితులు మానసిక క్షోభకు గురై కొందరు ప్రాణాలు వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరణ చేయాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు మల్లన్న సాగర్ భూబాధితులను ఆదుకోవడానికి ప్రకటన చేసి నిధులు కేటాయించి నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ బడ్జెట్ కేటాయించి ఆదుకొని పక్షంలో బాధితులతో కలిసి వివిధ ప్రజా సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు చేయడం ద్వార సాధించుకుంటామని హెచ్చరించారు.



విద్యారంగానికి బడ్జెట్‌లో ముప్పై శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ముప్పై శాతం నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యా రంగానికి బడ్జెట్‌లో ముప్పై శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యకు కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడం సిగ్గు చేటన్నారు. ముప్పై శాతం నిధులు కేటాయిస్తే విద్యారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్ మెంట్స్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేకంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.7 వేల కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఏ విధంగా ఖర్చుపెడతారని ప్రశ్నించారు. బకాయిలకే ఈ నిధులు సరిపోతాయన్నారు. ప్రభుత్వం పునరాలోచించి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు తాడూరి భరత్ కుమార్, మైసంపల్లి రాహుల్, ప్రశాంత్, రంజిత్, రాజు, రవి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలి

- ఆరోగ్య సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలి
- అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో జాగ్రత్తలు వహించాలని అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వలన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషితమై గ్రామాల్లో రోడ్ల పైన ఇంటి పరిసరాల్లో పనికిరాని వస్తువులతో గుంటలలో ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమలు అభివృద్ధి చెంది అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలుషితమైన నీటిని తాగడం వలన ఈ సీజన్లో డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వేడి నీటిని చల్లార్చుకుని తాగాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సందర్శనలో భాగంగా పిల్లలకు అందుతున్న ఆహారం గురించి పిల్లల ఆరోగ్యం గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందుతున్న ఆరోగ్య సేవలు గురించి పౌష్టికాహారం గురించి అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఉన్న వైద్యులను ఉద్దేశించి మాట్లాడారు. వైద్య సిబ్బంది గ్రామాలకు వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి నమూనాలను సేకరించి పరీక్షలను నిర్వహించి తగిన చికిత్స అందించాలని సూచన చేశారు. గ్రామంలో మంచినీటి పైపుల లీకేజీలను గుర్తించే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ఉప కేంద్రాల్లో బస్తీ దవఖానాలలో పల్లె దవఖానాల్లో అత్యవసర మందులను కూడా సిద్ధంగా ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి రేవతి, డిపిఓ దేవికి దేవి, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగం గుప్తా, పాల లక్ష్మీ నారాయణ,నల్ల పోచమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గూడెపు మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర్మ ఆగం రెడ్డి,ఆడెపు చంద్రయ్య, మంజ మల్లేశం, ముస్త్యాల కిష్టయ్య, దాసరి శ్రీకాంత్, ఐత శ్రీనివాస్, రంగు శంకర్, గుస్క కృష్ణ అంబాల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

27న అన్ని గ్రామాల్లో గ్రామ సభలు

- జడ్పీ సీఈఓ ఎల్లయ్య



నవతెలంగాణ-తూప్రాన్

గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 27వ తేదిన అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని జెడ్పీ సీఈఓ ఎల్లయ్య అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని గ్రామాలలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు కల్పించాల్సిన అవగాహనపై ఎంపీపీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య ఎంపీడీఓ శేషాద్రితో కలిసి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామాలలో ప్రస్తుత పరిస్థితులను బట్టి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. శానిటేషన్‌తో పాటు విలేజ్ యాక్షన్ ప్లాన్,సీజనల్ వ్యాధులు, విలేజ్ లో ఏదైనా సమస్య వచ్చినప్పుడు మండల అధికారులకు తెలియపరచాలన్నారు. ప్రతి విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. జూలై 27న అన్ని గ్రామాలలో గ్రామ సభలు పెట్టి, పరిసరాయ పరిశుభ్రత, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగామన కల్పించాలన్నారు. పాత ఇండ్లలో నివాసయోగ్యమైన ఇండ్లు ఎన్ని ఉన్నాయో పక్కాగా లెక్కించాలన్నారు. కూలిపోయిన ఇండ్లు ఉండి అందులో నివాసం ఉంటే వాటి వలన జరిగే ప్రమాదాన్ని నివాసితులకు తెలియపరచాలన్నారు. ప్రతిరోజు వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నారు. హాస్టల్స్,స్కూల్స్ ,రెసిడెన్షియల్ స్కూల్స్ వెరిఫికేషన్ చేయాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ యాదయ్య, ఎంపీఓ సతీష్, పి.మధుసుధ, పంచాయతీ సెక్రెటరీలు సంగమేశ్వర్, సంతోష్ కుమార్ సురేష్, ఎన్.కల్పన, కళ్యాణి, స్వాతి, పి.కల్పన,లావణ్య పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా నైపుణ్య డిజిటల్ కార్యక్రమాలు



నవతెలంగాణ-చేర్యాల

నూతన విద్యా విధానం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా శిక్షా సప్తాహం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నైపుణ్య, డిజిటల్ పథకాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన కళ ఖండాల గురించి చరిత్ర, కట్టడాలు, డిజిటల్ పథకాలు చర్యలు ప్రయోగాలు పర్యావసనాలు ఫలితాలు అనే విషయాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో నైపుణ్య అంశానికి సంబంధించిన సూక్ష్మ కళాకారుడు జక్కనపల్లి రాము సుద్ద ముక్కలపై సృష్టించిన వందలాది కళాఖండాలను పాఠశాలలో ప్రదర్శించారు. వాటిని రూపొందించడంలో గల మేలకువలను విద్యార్థులకు వివరించారు. అనంతరం జక్కనపల్లి రామును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె ఐలయ్యతోపాటు ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కృష్ణమూర్తి, డి. పద్మ, ఏ. లక్ష్మణ్, ఎస్.నిరుపమ, అందె విజయ్ కుమార్, టి.మనోజ్ కుమార్, జి. ప్రకాష్ రెడ్డి, కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా ఆడి తెలంగాణ పేరు నిలబెట్టాలి

- తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫాల్గుణ

నవతెలంగాణ-సిద్దిపేట



బాగా ఆడి తెలంగాణాతో పాటు, తల్లి దండ్రుల పేరును నిలబెట్టాలని తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫాల్గుణ క్రీడాకారులకు సూచించారు. ఆగష్టు ఒకటి నుంచి కర్ణాటకలో జరిగే జూనియర్ నేషనల్ గర్ల్స్ ఛాంపియన్ షిప్ కొరకు తెలంగాణాలోని వివిధ జిల్లాలకు చెందిన ఫుట్బాల్ క్రీడాకారుల ఎంపిక, శిక్షణ శిభిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గెలుపోటములు పక్కన బెట్టి, ఆటను ఆస్వాదిస్తూ ఆడాలని సూచించారు. మనసును ఆటపై కేంద్రికరిస్తే విజయం మీ సొంతం అవుతుందన్నారు. శిబిరంలో మీరు నేర్చుకున్న ఆటను తెలంగాణ రాష్ట్రం, మీ తల్లి దండ్రులు పేరు నిలబెట్టేలా ఆడాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, బయట ఆహారాన్ని, నీటిని దూరంగా ఉంచాలని సూచించారు. శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు సిద్దిపేట అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ అక్బర్ నవాబ్, మరో కోచ్ వినోద్ లను, సిద్దిపేట అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాలసాయిరాం మాట్లాడుతూ జాతియ స్థాయి టోర్నమెంట్ లోపాల్గొనే తెలంగాణా జట్టును సిద్దిపేటలో ఎంపిక చేయడం గర్వంగా ఉందని, మాజీ మంత్రి హరిశ్ రావు చొరవతోనే సిద్దిపేటలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు జరిగిందన్నారు. దాని ఫలితం మనం ఈరోజు చూస్తున్నామన్నారు. కర్ణాటకలో జరిగే టోర్నీలో బాగా ఆడి తెలంగాణా పేరు నిలబెట్టాలన్నారు. ఈ ఫుట్బాల్ శిబిరంలో రాష్ట్ర వ్యాప్తంగా 74 మంది ఫుట్బాల్ క్రీడాకారులు పాల్గొనగా, రెండు సేషన్స్‌లో 22 మంది క్రీడాకారులను జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో ఆడేందుకు ఎంపిక చేశారు. ఎంపికైన ఫుట్బాల్ క్రీడాకారులు ఆగష్టు 1 నుంచి కర్ణాటకలోని బేలాగంలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్బర్ నవాబ్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కృష్ణ మూర్తి, సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, సభ్యులు సాజిద్, హరిశ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఎస్సై ఎం.డి.ఆసీఫ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ఆత్మగౌరవన్ని చాటింది

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేయడం రైతుల్లో ఆనందోత్సవం నింపిందని కాంగ్రె స్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సమన్వయ న్యాయంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమన్నారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీటవేయడం రైతుల్లో ఆనందోత్సవం నింపిందన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

డీఎల్ పీఓ వెంకటేశ్వర్లు.
నవతెలంగాణ-అక్కన్నపేట



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గౌరవెల్లి గ్రామ ప్రత్యేక అధికారి డీఎల్ పీఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గ్రామ సెక్రెటరీ నిర్మల, ఏఎన్ఎం సారమ్మ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని తొట్లలో నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దీనివల్ల దోమలు పెరిగి జ్వరాలు ప్రభలుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లే ఉపయోగించాలని, ఆరుబయట మలమూత్ర విసర్జన చేయరాదని అన్నారు. అనంతరం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికి తిరుగుతూ జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సాంబయ్య, హెచ్ ఈ వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, ఆశాలు, పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించలేక..బీఆర్ఎస్‌పై విమర్శలు..

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి అసహనం
ప్రభుత్వం రైతాంగాన్ని అణచివేస్తోందని విమర్శ
నవతెలంగాణ-బెజ్జంకి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేసి కాళేశ్వరం జలాశయం నిర్మించిందని.. పంపుల ద్వార నీరు ఎత్తిపోసి రైతులకు నీరు అందించలేక..జలాశయం నిర్మాణంలో లోపాలున్నాయని మభ్యపెడుతూ విద్యుత్ బిల్లులు చెల్లించలేని స్థితిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వముందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కనగండ్ల తిరుపతి శుక్రవారం అసహనం వ్యక్తం చేశారు. రైతులను మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తోందని తిరుపతి విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు మానుకుని రైతు భరోసా, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేసి కాళేశ్వరం జలాశయం నీరును రైతుల పంటల సాగుకు అందించాలని తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలం మల్లుపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తు బదిలీపై వెళ్తోన్న ఉపాధ్యాయురాలు బండి నాగమణిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ప్రభుదాస్ మాట్లాడుతూ పాఠశాలలో 12 సంవత్సరాలుగా పని చేసి విద్యార్థుల ప్రేమాభిమానాలను నాగమణి పొందారన్నారు. విద్యార్థుల సమగ్ర అభ్యున్నతికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు, చేపట్టి విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలుని సత్కరించటం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. టీచర్లు బోధించిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. దేశ ప్రగతి, అభివృద్ధి, నిర్మాణం తరగతి గదిలో టీచర్లు బోధించే పాఠాలపై ఆధార పడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎస్ ఎం సి మాజీ చైర్మన్ శంకర్, మండల నోడల్ అధికారి ప్రవీణ్ బాబు, రుద్రారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, మల్లుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమలింగం, టీచర్లు మమత రేణుక, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు- స్వాగత సన్మాన సభ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు - స్వాగతం పలికారు. పాఠశాల నుంచి చంద్రమౌళి, దయానంద రాజ్, శ్రీశైలం, యాస్మిన్ బేగం నలుగురు బదిలీలు పదోన్నతులపై వెళ్లారు అదే స్థానంలో బదిలీ పదోన్నతులపై రామరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు , రమేష్ లు వచ్చారు .బదిలీ పదోన్నతులపై వెళ్లిన వారికి వచ్చిన వారికి శాలువా మెమోంటోలతో సన్మానించారు . విద్యార్థులు అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు రామరాజు , ఉపాధ్యాయులు , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భాగ్యశ్రీ , నాయకులు రేకులపల్లి కోటి రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం కృషి చేయాలి

మాజీ సర్పంచ్ తుమ్మల బాలరాజు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

వెనుకబడిన ముదిరాజు కులస్తుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు ,ముదిరాజ్ సంఘం నాయకుడు విద్యాసాగర్ అన్నారు. మిరుదొడ్డి తహసిల్దార్ కార్యాలయంలో ముదిరాజ్ కులస్తుల తో కలిసి తమ డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తులను బిసిడి నుండి బిసి ఏలోకి పునరుద్ధరణ చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బీసీఏలోకి మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే ముదిరాజులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వెనుకబడిన ముదిరాజుల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు స్వామి ,రవి పలువురు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివస్

అమర జవానులకు అశ్రునివాళులు



నవతెలంగాణ-మర్కుక్

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో వీర జవాన్లకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూలై 26 న జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్ భారతదేశ చరిత్రలో మరపురాని రోజని , 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారత సాయుధ దళాల విజయాన్ని గుర్తు చేశారు.దేశ సార్వభౌమత్వమును కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన వీర జవాన్లకు అంకితం చేయబడిందన్నారు. విద్యార్థులు దేశాన్ని కంటికి రెప్పలా కాపాడి వీర మరణం పొందిన జవానులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిక, వివి కృష్ణ , విద్యార్థులు, తదితులున్నారు.

గొల్ల కురుమలకు విస్మరించడమే



నవతెలంగాణ-మునిపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో గొర్రెల పంపిణీ పథకాన్ని ఎత్తేయడం అంటే గొల్ల కురుమలను విస్మరించడమే అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురుమ సంఘం నాయకులు పైతర సాయికుమార్ అన్నారు. గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని ఎన్నికల సందర్భంగా నాడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారని.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చారన్నారు. అయితే బడ్జెట్లో మాత్రం నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో గొల్ల కురుమలు సుమారు 15 నుండి 18శాతం ఉన్నారని.. అంత జనాభా ఉన్న గొల్ల కురుమలను విస్మరించడం సరికాదన్నారు. గొర్ల పంపిణీకి నోచుకోని గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు రూపంలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

అర్ధరాత్రి మట్టి అక్రమ దందా

రాత్రి వేళలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ రవాణా
నవతెలంగాణ-కోహెడ

ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను కొల్లగొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండా గురువారం అర్ధరాత్రి వేళలో పత్తి కుంటను తవ్వేస్తూ యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణాకు పాల్పడ్డారు. అడిగేవారు, అడ్డుకునేవారు లేకపోవడంతో మట్టి దందాను కొనసాగిస్తూ ఎవ్వరికి ఎదురులేని రవాణదారులుగా మండలంలో పేరు గడిస్తున్నారు. అక్రమాలను అరికట్టే అధికారుల కళ్లెదుటే లైసెన్స్, నంబర్ ప్లేట్, అనుమతుల్లేకుండా వాహనాల్లో అక్రమ రవాణా సాగిస్తున్నారు. మట్టి అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌లను అడగ్గా ఎన్‌టీఆర్ కాలని ప్రాథమిక పాఠశాలకు పోస్తున్నామని తెలిపారు. గ్రామంలో పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలకు మట్టి తరలిస్తే అర్ధరాత్రి పోయాల్సిన అవసరమేముందని పలువురు చర్చించుకుంటున్నారు.



చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

ప్రేమించి మోసపోయిన విద్యార్థిని ఆత్మహత్య
నవ తెలంగాణ-కొండపాక

ప్రేమించి మోసం చేసినందుకు కలత చెందిన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన చెప్యాల శివాని (24) పిజి చదువుతున్నారు. శివానికి ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన మంతూరి నితీష్‌తో ఇంటర్ చదివే సమయంలో పరిచయం ఏర్పడి ప్రేమించుకున్నారు. కొన్ని సంవత్సరాల పాటు ప్రేమించుకున్న వారు తీరా పెళ్లి చేసుకునే సమయంలో కులం అడ్డు రావడంతో నితీష్



పెళ్లికి నిరాకరించాడు. దాంతో మనస్థాపానికి గురైన శివాని ఈ నెల 10న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. కాగా విద్యార్థిని కుటుంబీకులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రేమించి మోసం చేశాడని నితీష్‌పై ఈ నెల 20న ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ఈ నెల 24న అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు సిఐ విద్యాసాగర్ తెలిపాడు. శుక్రవారం శివాని మృతదేహానికి శవపరీక్ష నిర్వహించారు. ప్రేమించి మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌వి శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలు

అంబటి బాలేష్ గౌడ్
నవ తెలంగాణ- దుబ్బాక

కాంగ్రెస్ సర్కార్‌వి శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి రూ.4300 కోట్ల నిధుల్ని కేటాయించి మిగతా నియోజకవర్గాలకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. మోసపూరిత హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ తీరును నిరసిస్తూ శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. కేంద్ర బడ్జెట్ ను విమర్శిస్తున్న కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర బడ్జెట్ లో ఏ ఒక్క వర్గానికి మేలు చేకూరేలా నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మ స్తుతి పరనింద అన్నట్టుగా గాంధీ కుటుంబం గురించి పొగుడుకోవడం..కేంద్ర సర్కార్‌ను నిందించడమే కాంగ్రెస్ నాయకుల పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ తప్పా..దీనివల్ల జనానికి ఉపయోగం లేదన్నారు.కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని హితవు



పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చార,జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్,సుభాష్ రెడ్డి, దేవరాజు,నాయకులు సుంకోజు ప్రవీణ్,గాజుల భాస్కర్,బోయ రాజశేఖర్,రమణారెడ్డి,రమేష్ రెడ్డి,సప్తగిరి,గొల్ల శ్రీకాంత్,సాయి కుమార్ గౌడ్,నిహాల్ గౌడ్,సంపంగి అశోక్,కనకరాజుయాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసే విధంగా బడ్జెట్

మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు
నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రజలను మోసం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాలరాసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతు భరోసా ,మహిళలకు భృతి, పెన్షన్ల పెంపుదల పై బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ప్రజలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో అత్యున్నతమైన అసెంబ్లీ సమావేశాలను వ్యక్తిగత దూషణలతో పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన ఉద్యమాన్ని సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వ్యక్తిగత దూషణలకు కాకుండా ప్రజా సమస్యలపై అసెంబ్లీ కొనసాగాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గృహజ్యోతి, సబ్సిడీ గ్యాస్ లో ప్రజలకు నేటికీ లబ్ధి చేకూరక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు బడ్జెట్లో ఎక్కువ నిధులు



కేటాయించి, తెలంగాణ రాష్ట్రానికి పూర్తి అన్యాయం చేయడం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మోసం చేసే విధంగా బడ్జెట్లో అంకెల గారడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపి ప్రజలు మోసం చేయడం జరుగుతుందన్నారు.

ముత్యాలమ్మ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో 28 జూలై 2024 ఆదివారం రోజున శ్రీ శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాల జాతర పడాలపల్లి ప్రజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుడి ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి, నీటితో నిండిన గుంతలను డోజర్ సహాయంతో చదును చేస్తూ మరమ్మతులను మున్సిపల్ కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పడాలపల్లి గ్రామ యువ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్ కుమార్
నవతెలంగాణ- కొల్చారం



సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన స్థానిక ఆరోగ్య కేంద్రం లోని పలు రికార్డులను పరిశీలించి మందుల నిల్వను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలు నివాస ప్రాంతాల చుట్టుపక్కల మురుగునీరు నిల్వకుండా, పిచ్చిమొక్కలు పెరగకుండా చూసుకోవాలని, కాచి వడగట్టిన గోరువెచ్చని నీటిని తాగడం, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు పాటించాలే అవగాహనలు కల్పించాలని సూచించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

కాగజ్ మద్దూర్‌లో ఘనంగా కొత్త పీర్ల సవారి

పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో శుక్రవారం కొత్త పీర్ల సవారి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. ఈ ఉత్సవాలకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్ లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హబీబ్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన కట్టడాల పరిశీలన

నవతెలంగాణ- వెల్దుర్తి



నూతన విద్యా విధానం 2020 సంవత్సరంలో ప్రారంభమై నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తహం అనే కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య శుక్రవారం తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు 22 తారీఖున టిఎల్ఎం రోజుగా, రెండో రోజు 23వ తారీఖున ఎఫ్ ఎల్ ఎం రోజుగా, మూడవరోజు 24వ తారీఖున క్రీడా దినోత్సవం నాలుగవ రోజు, 25వ తారీకు సాంస్కృతిక దినోత్సవం శుక్రవారం రోజున 5వ రోజున పురాతన కట్టడాలు, పురాతన ఆలయాలు, చూపించారు. దీనిలో భాగంగా వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పురాతన ఆలయా మైన విట్టలేశ్వర స్వామి ఆలయం పరిసర ప్రాంతాల గురించి పరిశీలించడం జరిగింది. పురాతన రాతలను గురించి రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటరమణ విద్యార్థులకు వివరించారు. వీటివలన విద్యార్థుల కు విషయ అవగాహన పెరిగి వారి అభివృద్ధికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, నవనీత, అమూల్య, వెంకట్ రెడ్డి, జయసుధ, రేణుక పాల్గొన్నారు.

తుమ్మ లక్ష్మి కుటుంబ సభ్యులును పరమార్శించిన నేతలు



నవ తెలంగాణ -గజ్వేల్

మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అవ్వ తుమ్మ లక్ష్మి ఇటీవల పరమపదించిన విషయము తెలుసుకొని దేవి రవీందర్ టీడీబీస్ రాష్ట్ర అధ్యక్షులు కుటుంబ సభ్యులను పరామర్శించారు, తుమ్మ లక్ష్మి చిత్రపటానికి కి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలి అని చెప్పి భరోసా ఇచ్చారు ఇట్టి కార్యక్రమములో దుబ్బాక యాదగిరి, గాలేంక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన బీజేపీ నాయకులు.



నవతెలంగాణ-తొగుట

పోలీస్ స్టేషన్ కి ఇటీవలే బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్ఐ రవి కాంత్ రావును శుక్రవారం తొగుట మండల బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెడ్డి గారి విభిషన్ రెడ్డి, తొగుట మండల ఉపా ధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కళ్యాణ్ దాస్, బీజేవై ఎం మండల అధ్యక్షుడు బుర్ర నరేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు పాగాల బాల్ రెడ్డి, సింధు మహేష్, గొల్ల స్వామి యాదవ్, నాయకులు పాగాల రాజిరెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఆకారం పోచయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కొత్తపల్లి సత్తయ్య శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రయ్య, గంగొల్ల మహేష్, అంజయ్య, నరసయ్య, నాగరాజులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

మేళాసంఘంలో బోనాల ఊరేగింపు



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని మేళాసంఘం గ్రామంలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య.. యువత డ్యాన్సులు, నత్యాలతో ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా గ్రామ ఆలయాల వద్దకు వెళ్లి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరిశెట్టి, మాజీ ఉపసర్పంచ్ సంగన్న మాజీవార్డ్ మెంబర్లు గ్రామస్తులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడీ.

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి.



నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా ఉందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆరోపించారు. శుక్ర వారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్ దశ, దిశ లేకుండా ఉందని, ఇది రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ అని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో భూలోక స్వర్గం చూపించిన కాంగ్రెస్ పార్టీ వాస్తవంలో మోసం చేశారన్నారు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాల ప్రస్తావనే లేదని, ఆరు గ్యారంటీలను పూర్తిగా మరిచిపోయారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ప్రభు త్వం అప్పులు చేసిందని నిందించారని, భట్టి రూ. 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారని చెప్పారని గుర్తు చేశారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన దానికంటే రూ. 17 వేల కోట్లు ఎక్కువ అని చెప్పా రు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించిందన్నారు. కోటి మంది మహిళలు నెలకు రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారని, ఎనిమిది నెలల్లో మహిళలకు రూ.20వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడ్డదని పేర్కొన్నారు. 8 మంది ఎంపీ లు, 8మంది ఎమ్మెల్యే లు ఉన్న బీజేపీ ప్రతినిధులు స్పందించాలన్నారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీ రామ రక్ష అని పేర్కొ న్నారు. సమావేశంలో మండల యూత్ అధ్య క్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుతారి రమేష్, రాములు, రాంబాబు, ఎంగలి రాజు తదితరులు ఉన్నారు.

దళిత, గిరిజనుల సమగ్ర అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలి

ఎమ్మెల్సీ దేశపతికి డిబిఎఫ్ విన్నపం

నవ తెలంగాణ-గజ్వేల్



2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఎస్సీల జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని, ఎన్నికలలో హామి ఇచ్చిన అంబేద్కర్ ఆభయ హస్తం తదితర పథకాల అమలుకు అమలు కోసం అసెంబ్లీలలో చర్చించాలని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌కు దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది.శుక్రవారం హైదరాబాదు ఎమ్మెల్యే క్వార్టర్ లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు పి. శంకర్ మాట్లాడుతూ దళితు ల సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం 2017 ప్రకారం దళితుల జనాభా 18 శాతం ప్రకారం నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా స్థాయిలో బడ్జెట్ మానిటరింగ్ కమిటిలు వేయాలని.రైతు భరోసా పథకాన్ని 5 ఎకరాలకు పరిమితం చేసి కౌలు రైతులకు రైతు భరోసా,రైతు భీమా పథకాలను అమలు చేయాలన్నారు.

పేద ప్రజల సంక్షేమ బడ్జెట్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య.

నవతెలంగాణ-అక్కన్నపేట



కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేద ప్రజల సంక్షేమానికి అద్భుత కేటాయింపులు ఉన్నాయని అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య శుక్రవారం తెలిపారు. బడ్జెట్ చూసి బీఆర్ఎస్, బిజెపి నాయకులు కుళ్ళు కుంటున్నారన్నారు. అసెంబ్లీలో జనం మెచ్చే బడ్జెట్ బట్టి విక్రమార్క ప్రవేశపెట్టారని తెలిపారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడు కూడా ఇలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవని, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖకు 29,816 కోట్లు కేటాయించారని, అలాగే వ్యవసాయం అనుబంధ రంగాలకు 72,650 కోట్లు కేటాయించారని తెలియజేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని, ఏకపక్షంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని తెలిపారు. అంతేకాకుండా హైదరాబాద్ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించడం సంతృప్తిని ఇచ్చిందన్నారు.

అరు గ్యారంటీల అమలెక్కడ

.బీజేపీ మండలాధ్యక్షులు రాంరెడ్డి

నవతెలంగాణ- మర్కుక్



అరు గ్యారంటీలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఎకరానికి రూ.15 వేలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తానంటూ కేవలం లక్ష లోపు రుణాలపై సవాలక్ష ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. కేవలం ఇరవై, ముప్పై వేలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టు రెండు లక్షల రుణమాఫీని ఏ ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రైతులకు పండించిన సన్న ధాన్యానికి బోనస్ గా రూ. 500 ప్రకటించి, చేతులెత్తేసిందన్నారు.ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్షతప్పందన్నారు.

కాంగ్రెస్ బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్

కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్.

నవతెలంగాణ-రాయపోల్



బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా రుజువు చేయడం జరిగిందని బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చుంచనకోట కృష్ణ గౌడ్ అన్నారు. ముందుగా కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టగానే సెషన్ మొత్తం ఉండకుండా బయటకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బడ్జెట్‌పై కానీ, కాంగ్రెస్ గురించి గానీ మాట్లాడే అర్హత లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి బడ్జెట్‌లో ఒక రూపాయి నిధులు కూడా కేటాయించకపోయినా ఒక్క మాట మాట్లాడని కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్‌పై అన్ని వర్గాలను విస్మరించిన బడ్జెట్ అంటూ విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికే రాష్ట్ర ఆదాయం సరిపోవడం లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కపెడుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా తూచా తప్పకుండా అమలు చేయడం ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు కేటాయింపులు చేస్తూ ప్రజారంగ బడ్జెట్ గా ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనవసర రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

నిర్వాసితులపై కేసులు కొట్టేయాలి.!



నవతెలంగాణ-అక్కన్నపేట

భూ నిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి భూ నిర్వాసితుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ఇప్పటివరకు కూడా ప్రాజెక్టు పనులు మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే భూ నిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మండల కార్యదర్శులు సుమన్, బసిరెడ్డి రాకేష్ రెడ్డి, మోహన్ నాయక్, ఎస్టి మోర్చా అధ్యక్షులు సురేష్, రైనా, కిసాన్ మోర్చా అధ్యక్షులు మిట్టపల్లి కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జంగపల్లి అనురాధ, సోషల్ మీడియా కన్వీనర్ జంగపల్లి శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు యాదగిరి, పి శ్రీనివాస్ రెడ్డి, కె ప్రభాకర్ రెడ్డి, జగదీశ్ చారి, చందుపట్ల నాగరాజ్, జన్నారపు కళ్యాణ్, బ్రహ్మచారి, నేరెళ్ల రమేష్ కొండ్ల సంజీవరెడ్డి, బొంకురి రజినీకాంత్, గుండేపల్లి సాయికుమార్, రవీంద్ర చారి, బొంకూరు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్‌కు అవార్డు

నవ తెలంగాణ-కొండపాక



కొండపాక 108 అంబులెన్స్ టెక్నీషియన్ మహేందర్‌కు ఉత్తమ సేవలందించినందుకు గాను స్టార్ ఈఎంటి అవార్డును అందుకున్నారు. జివికె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసుల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి వివిధ సమయాలలో ప్రమాదాలు జరిగినప్పుడు, వివిధ రకాల ఘటనలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరమైన అత్యవసర ప్రాథమిక చికిత్సను 108 వాహనంలోనే అందిస్తూ బాధితులను ప్రాణాపాయం నుంచి వారి విలువైన ప్రాణాలు కాపాడటంలో అత్యుత్తమ ప్రదర్శనకుగాను కొండపాక 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ బైండ్ల ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ అఫ్రోజ్, ఇన్‌స్ట్రక్టర్ ప్రమోద్ అందచేశారు.

ప్రజాసేవే కేఎన్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

కాల్వ నరేష్

నవ తెలంగాణ -దుబ్బాక



ప్రజాసేవే లక్ష్యంగా కేఎన్ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని దుబ్బాక పీఏసీఎస్ వైస్ చైర్మన్,కేఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ నరేష్ పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో మండల పరిధిలోని పెద్ద చీకోడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు హజ్జి బాబా కు (కేఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా) ఉచితంగా బ్యాటరీ సైకిల్ ను అందించామన్నారు. ఆయన వెంట తునికి సురేష్,రమేష్ రెడ్డి,కడవేర్గు గోపి,శ్రీనివాస్,పల్లె రామస్వామి పలువురున్నారు..

నర్సారెడ్డిపై దుష్ప్రచారం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు

- **గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్**

నవ తెలంగాణ-గజ్వేల్

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్లు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు వివిధ పదవులు చేపట్టిన నర్సారెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపించాలని, లేనిపక్షంలో వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. 200 ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చిన నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి పనిచేస్తూ అన్ని వర్గాల మెప్పు పొందగా, జీర్ణించుకోలేని కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. పద్ధతి మార్చుకోని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో సర్వం కోల్పోయిన నర్సారెడ్డి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు తో ఒప్పందం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. అయితే వారితో ఒప్పందం చేసుకుంటే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు భారీ మెజారిటీ ఎలా వస్తుందని నిలదీశారు. కాగా నర్సారెడ్డి ఎదుగుదలను ఓర్చుకోలేని కొంతమంది వ్యతిరేక ప్రచారం చేస్తుండగా, వారి గుట్టును త్వరలోనే బయటపెడతామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పని చేస్తూ వ్యవసాయం, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి నయా పైసా ఇవ్వకపోగా, తిరిగి బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు.



దమ్ముంటే కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను నిలదీసి నిధులు రాబట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, సమీర్, సర్దార్ ఖాన్, జహీర్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి, మోహన్, రాజశేఖర్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు మహా డేంజర్

కొద్ది జాగ్రత్తలతో ఆరోగ్యంగా ఉండాలి

మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ డివిజన్ ఎపిడమిక్ సేల్ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం 20వ వార్డులో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని 20వ వార్డు కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని తన వార్డులో ఇంటింటి తిరుగుతూ పరిశుభ్రతపై అడిగి తెలుసుకున్నారు. 20వ వార్డులో శాంతినికేతన్ హై స్కూల్, సమీకృత మార్కెట్ ,జి.ఎం,ఆర్ స్కూల్ , నంద ఫుట్ వేర్ పిడిచేడు రోడ్ అన్నపూర్ణ రైస్ మిల్ వరకు డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై, దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల20వ వార్డ్ కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డిఅవగాహన కల్పించారు. మురుగునీటి గుంటలోనూ మురికినీటి కాలువలోనూ దోమల నిర్మూలనకై డెమో ఫాస్ట్ యాంటీ నిర్మూలన మందును పిచికారి చేయించారు. వర్షాకాలంలో ముఖ్యంగా మురికినీటి గుంటలో దోమలు గుడ్లు పెట్టి లార్వా తయారై అనేక రకమైనటువంటి రోగాలను మలేరియా ఫైలేరియా, డెంగ్యూ చికెన్. గునియా .డెంగ్యూ కలరా. టైఫాయిడ్. ప్రాణాంతక వ్యాధులు ప్రబులుతాయని కొద్ది జాగ్రత్తలతో మనమందరం ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ముఖ్యంగా దోమలు ఇంటిలోకి రాకుండా కిటికీలకు దర్వాజలకు దోమ జాలీలను వేసుకోవాలని దోమతెరలు వాడాలని ఓడమాస్ , గుడ్ నైట్ వాడుకొని ఇంటి పరిసరాల్లో మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని వేడివేడి ఆహార పదార్థాలు తినాలని రోడ్డుకిరువైపులా ఉన్న ఆహార పదార్థాలను అస్సలు తినకూడదని నీటిని వేడి చేసుకుని తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఎపిడమిక్ సెల్ సభ్యులు దేవసాని వాసుదేవ్ . డి నాగరాజు%ని%. దుర్గ గౌడ్ హెల్త్ అసిస్టెంట్స్, రమేష్ .ఫీల్డ్ వర్కర్ ఏ.ఎస్.ఎం. దీవెనమ్మ ఆశ వర్కర్లు సుజాత జుబేదాబేగం . పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ నిరసన



నవ తెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పై వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు జశ్వంత్ రెడ్డి, నలగామ శ్రీనివాస్, దారం గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ పార్టీ మీద ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడం ఖాయమని, అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడీ తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, మన్నే శేఖర్, గర్నెపల్లి కృష్ణమూర్తి, సాయి రెడ్డి రామిరెడ్డి, అరవింద్, సందీప్ ,బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

శని త్రయోదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు సన్మానం

ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

నవతెలంగాణ-వర్గల్



ఆలయ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని త్వరలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, శ్రీ వినాయక చవితి నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆగస్టు 17వ తేదీ, 31వ తేదీలలో జరగనున్న శని త్రయోదశి మహోత్సవాలు, సెప్టెంబర్ 7న ప్రారంభం కానున్న శ్రీ వినాయక చవితి నవరాత్రుల విజయవంతానికి కమిటీ సభ్యులు ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే శ్రీ వసంత పంచమి, శ్రీ చంద్రమౌళీశ్వర ప్రతిష్ఠ మహోత్సవం తదితర పర్వదినాలను కమిటీ సభ్యులు సహకారంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి నెల నిర్వహించే శ్రవణ నక్షత్ర మహోత్సవం, కృతిక నక్షత్ర మహోత్సవాల విజయవంతానికి కమిటీ సభ్యులు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉందని, ప్రతి ఉత్సవానికి సహకరిస్తున్న డాక్టర్ రాజేశ్వరరావును సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు, ప్రతినిత్యం వచ్చే భక్తులకు ఆలయాల దివ్యదర్శనం, సౌకర్యాలు, కల్పించాల్సిన సదుపాయాలు, వేద పాఠశాల నిర్వహణ, నిత్యాన్నదానం, ఆలయాల నిర్వహణ తదితర అంశాలపై ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ పలు సూచనలు చేశారు. కాగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు, దాతలు, ప్రతి ఒక్కరిపై అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని వివరించారు.

రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

బీజేపీ మండల అధ్యక్షులు అన్నసారం సురేష్ గౌడ్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరాలని బిజెపి మండల అధ్యక్షులు అన్నసారం సురేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ చింతా సంతోష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రతీ గ్రామాల్లో మన బీజేపి కార్యకర్తలు వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు గెలుచుకునేలా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకర్యదర్శి ముత్తినేని రాజు, మెడికల్ సెల్ జిల్లా కన్వినేర్ మల్లమ్మగారి శ్రీనివాస్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శులు నవీన్, త్రిలోచన్ రెడ్డి,కార్యదర్శులు , నరేష్, బాలకిషన్, సాగర్, యువ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ తాడేపు శ్రీనివాస్, మండల యువ మోర్చ అధ్యక్షులు రాకేష్ మరియు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

సింగరేణిలో స్థానికతను కల్పించాలి

ప్రభుత్వానికి బీజేవైఎం మండలాధ్యక్షుడు రమేశ్ విజ్ఞప్తి

ప్రభుత్వ అలసత్వంపై అసహనం

నవతెలంగాణ-బెజ్జంకి



సింగరేణి ఉద్యోగాల్లో మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని యువతకు స్థానికతను కల్పించండని బీజేవైఎం మండలాధ్యక్షుడు తూముల రమేశ్ యాదవ్ ప్రభుత్వాన్ని శుక్రవారం విజ్ఞప్తి చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల జిల్లాల పునర్విభజనలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి,కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలను ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా సిద్దిపేట జిల్లాలో చేర్చడంతో మార్చి1, 2024న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యందు 327 ఉద్యోగాలకు జారీచేసిన ఉద్యోగ ప్రకటనలో ఉమ్మడి జిల్లాలోని నాలుగు మండలాల నిరుద్యోగులు స్థానికతను కోల్పోయారని రమేశ్ అసహనం వ్యక్తం చేశారు.సింగరేణి ఉద్యోగ ప్రకటన జారీ చేసిన పక్షం రోజుల్లో అయా మండలాల్లోని నిరుద్యోగులు స్థానిక రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లిన స్థానికతను కల్పించడంలో ప్రభుత్వం అలసత్వం వహించడం మంత్రి, ప్రభుత్వం నిరుద్యోగులకు శాపంగా మారిందని రమేశ్ ఆగ్రహించారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ వహించి నాలుగు మండలాల నిరుద్యోగులకు సింగరేణిలో స్థానికతను కల్పించాలని రమేశ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కరీంనగర్‌లో కలుపుతామన్న హామీ మాటలకేనా..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామన్న రేవంత్ రెడ్డి హామీ మాటలకేనా అని బీజేవైఎం మండలాధ్యక్షుడు తూముల రమేశ్ యాదవ్ అగ్రహం వ్యక్తం చేశారు. మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామన్న హామీని ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన కవ్వంపల్లి సత్యనారాయణ మర్చిపోయారని ఇచ్చిన హామీ ప్రకారం మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేను రమేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

ఏకగ్రీవమైన పద్మశాలి సంఘం ఎన్నికలు



అధ్యక్షులుగా డాక్టర్ రాజారాం

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవమయ్యాయి. సంగం అధ్యక్షులుగా డాక్టర్ రాజారాంను సంగం పెద్దలు, సభ్యులు ఎన్నుకున్నారు. ఆగస్టు 4న ఎన్నికలు ఉండగా పద్మశాలి సంఘంలో సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చి నూతన కార్యవర్గాని ఒక ఏడాదిగాను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి తలకొక్కల రాజు, ఎన్నికల కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, తలకొక్కుల లక్ష్మణ్, దేవదాస్ తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న పద్మశాలి సంఘం సభ్యులు ఏకాభిప్రాయం రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. కేవలం ఏడాదిపాటే ఈ పాలకవర్గం కొనసాగుతుందని వారు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా డాక్టర్ రాజారాం, కమిటీ సభ్యులుగా తాజా మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గాడి పల్లి శ్రీనివాస్, స్వర్గం రాజేశం, సత్యనారాయణ, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, సబ్బని నరేష్, కిషోర్, వాసుదేవ్, సత్యనారాయణ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. తనను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు డాక్టర్ రాజారాం కమిటీ సభ్యులుగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పలు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ బిజెపి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలు సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మున్సిపాలిటీలో బిజెపి అతి పెద్ద పార్టీ గా అవతరించింది అన్నారు. బిజెపిని అక్కున చేర్చుకున్న పట్టణ ప్రజలకు మద్దతుగా నిలవాలిన్నారు భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ముఖ్యమంత్రి గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించడం వలన పేరుగడించిన గజ్వేల్ ప్రాంతం తెలంగాణలో గజ్వేల్ నియోజకవరం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని ఆశపడ్డాం కానీ, కేవలం కబ్జాకోరులు, కాంట్రాకరు లాభపడ్డారు. గజ్వేల్ అభివృద్ధి జరుగుతుంది అని తెలంగాణ మొత్తం పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వ భవననిర్మానాల రూపేనా కాంట్రాక్టర్లు కమిషన్లు రూపాన నాయకులు లాభపడ్డారు. తప్ప సామాన్య ప్రజానీకానికి ఒరిగింది ఏమీలేదు ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున వస్తాయని ఆశపడ్డ యువతకు నిరాశమిగిలింది బీ ఆర్ ఎస్ పార్టీ కబ్జాకోరులతో చిన్నసన్నకారు రైతుల భూములు కబ్జాకు గురై రోడ్డున పడ్డారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గజ్వేల్ పరిధిలోని అభివృద్ధి పనులన్నీ పెండింగ్లో పడ్డాయన్నారు. ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేయాలని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ శాఖ తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, గురువా రెడ్డి, మాదాడి జస్వంత్ రెడ్డి, నాలాగామ శ్రీనివాస్, బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిజెపి దళిత మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివ కుమార్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొలుపుల నరేందర్, అయిల మహేందర్, మంద వెంకటేష్ నాయకులు నాగు ముదిరాజ్, మార్కంటి ఏగొండ, మేక ఉమ, సుమతి, సందీప్, మైస విజయ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎం.డి. అజ్జు బావ ఎం.డి. రఫీక్ గుండె పోటుతో వారం రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిందే.పేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి 50 కిలోల బియ్యాన్ని పంపించారు. కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల సీనియర్ నాయకులు గౌరబోయిన సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, దేవులపల్లి చింటూ,అజ్జు, ఓసామా, ఎం .డి.ఆరిఫ్, సాయి, అల్తాఫ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్కూరు కార్యదర్శిగా చిరంజీవి బాధ్యతలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం కట్కూరు, గ్రామపంచాయతీ కార్యదర్శిగా చిరంజీవి శుక్రవారం ఎంపీడీవో జయరాం ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయనను సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. చిరంజీవి రేగొండ గ్రామం నుంచి కట్కూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే సమాచారం అందించాలని అన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, గ్రామాన్ని ప్రగతి బాటలో నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.